

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే సాక్షి

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 275 ఆదివారం 04 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

క్వాంటం వ్యాలీగా అమరావతి



- క్యూ-శివ, అమరావతి డిక్లరేషన్..
- పాన్ ఐఐటీ సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన చంద్రబాబు
- డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు
- అమరావతిలో శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం
- వచ్చే ఫిబ్రవరి నుంచి అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్
- క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

అమరావతి

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడు లకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో -

మిగతా3లో

ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం



- ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంది
- 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టింది
- దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయి
- వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుంది
- ఐటీ శాఖ మంత్రి లోకేశ్



అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల ప్రాజెక్టుకు భూమిపూజ
- గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో రేపు ఈ కార్యక్రమం
- గత 28 నెలల్లో ప్రభుత్వం 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది



అమరావతి

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పీఎంఏవై-జీ) 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి రేపు (అక్టోబరు 4) భూమిపూజ చేయనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది. గతేడాది నవంబరులో 3 లక్షలు, ఈ ఏడాది మార్చిలో 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. - మిగతా3లో



అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

- మంత్రి నారాయణకు సీఎం ఆదేశం
- రాజధాని గ్రామాల్లో 2014-19 మధ్య ఇచ్చిన గ్రామకంఠాల మినహాయింపులు పునఃపరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- నిబంధనల ప్రకారం గ్రామ కంఠాలను నిర్ధారించారా లేదా అనేది పరిశీలించాలని సీఎం ఆదేశాలు జారీ

అమరావతి


రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠాల అంశాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి సీఎంతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం 2014-19లో గ్రామకంఠాలుగా గుర్తించి భూసమీకరణ నుంచి ఇచ్చిన మినహాయింపులను పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారమే గ్రామకంఠాలను నిర్ధారించారా? మినహాయింపులు సక్రమంగా ఇచ్చారా? అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను సీఆర్డీఏ అథారిటీకి సమర్పించాలని సూచించారు. రాజధాని - మిగతా3లో

ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యాగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

క్వాంటం వ్యాలీగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

రూపొందించిన ఐదు “క్యూ-శివ” క్వాంటం కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ ‘సృష్టి’ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు.



అమరావతి డిక్లరేషన్.. డీప్‌టెక్‌కు ఊతం

ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన ‘అమరావతి డిక్లరేషన్’ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

క్వాంటం వ్యాలీగా అమరావతి: సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. “గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుంటుంది” అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు ‘420’ అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవుతాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించుకోవడమే కాకుండా, క్వాంటం కంప్యూటర్లను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం

ప్రపంచానికి భారత్ మోడల్‌ను చూపిద్దామని అది అమరావతి నుంచే వస్తుందని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. ఆ సామర్థ్యం మనకు ఉందనే విషయాన్ని ప్రపంచంతో పాటు దేశంలోని యువతకూ చెబుదామని లోకేశ్ తెలిపారు. ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి ఊతమిచ్చేలా విజయవాడలో నిర్వహించిన పాన్? ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సదస్సును ఆయన ప్రారంభించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో పాన్? ఐఐటీయన్స్, ఐఐటీ డైరెక్టర్లు, కార్పొరేట్ సీఈవోలు, యూనికార్న్ సంస్థల వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, ఐటీ నిపుణులు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టిందని లోకేశ్ తెలిపారు. దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుందన్నారు. ఆ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ అందరికన్నా ముందుంటుందని చెప్పారు.



‘త్రీ ఎస్’తో ముందుకు: స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే ‘త్రీ ఎస్’ మంత్రంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూసేలా ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశామని, ఒప్పందాలు చేసుకోవడంతో పాటు పరిశ్రమలు వాస్తవంగా ఏర్పాటయ్యేలా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సంస్కరణలను ప్రకటించడం మాత్రమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడం ముఖ్యమన్నారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

“ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం. మరో పదేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుంది. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తుంది. పారిశ్రామికవేత్తలంతా ఏపీ వైపు చూసేలా ఎకోసిస్టం అభివృద్ధి చేశాం. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. స్థిరమైన పాలనతోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్ముతున్నాం” – లోకేశ్, మంత్రి

డీప్‌టెక్‌కు రూ.500 కోట్ల నిధి: అమరావతి కేంద్రంగా శాశ్వత ప్రాతిపదికన పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటు చేయనున్నట్లు సదస్సులో వెల్లడించారు. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్లతో పాన్ ఐఐటీ ఆంధ్రా ఫండ్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 100 ఇండస్ట్రీ రీసెర్చ్ చైర్స్, 100 మంది సభ్యులతో గ్లోబల్ ఐఐటీ మెంటార్ నెట్‌వర్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్, అగ్రిటెక్, నీటి భద్రత తదితర అంశాలపై సదస్సులో చర్చలు జరిగాయి.

చంద్రబాబు 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌కు యంగ్ అండ్ డైనమిక్ హార్డ్‌వేర్ తోడైందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రతి 100 రోజులకు అమరావతి నిర్మాణంలో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. పాన్? ఐఐటీ సదస్సుకు హాజరైన ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. దేశంలోని 23 ఐఐటీల పూర్వ విద్యార్థులు అమరావతి వేదికగా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

వైసీపీ ఓటు షేరు ఎందుకు తగ్గింది

విజయవాడ : ఏపీలో స్థానిక ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరి లెక్కల్లో వారు ఉన్నారు. సీట్ల సర్దుబాటు.. ఇతర వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. సహజంగా కూటమిలో పోటీ అధికంగా ఉంది. వైసీపీలో పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదని వాదనలు ఉన్నాయి. ఇలా సాగుతున్న రాజకీయ వ్యవహారంలో చాణక్య సంస్థ సర్వే నిర్వహించింది.ఈ సర్వే ప్రకారం 2024 తర్వాత 4.37 ఓట్ షేర్ ను వైసిపి కోల్పోయింది.. టిడిపి తో పోల్చితే దాదాపు 11.90 శాతం తేడా ఓటు బ్యాంకు కనిపిస్తోంది. ఎమ్మెల్యేలలో లోకేష్ టాప్ లో ఉన్నారు. 175 నియోజకవర్గాలలో 52, 500 మంది ఓటర్లను పరిశీలించారు. రెండు నెలలపాటు సర్వే నిర్వహించారు. అయితే కూటమి బలం తగ్గడం కాదు కదా.. భారీగా పెరిగింది.2024 లో జరిగిన ఎన్నికలతో పోల్చి చూస్తే చాణక్య సర్వే చెప్పిన దాని ప్రకారం చూస్తే.. టిడిపి ఓటు బ్యాంకు 45. 60% నుంచి 46.90 శాతానికి పెరిగింది. మొత్తంగా ఓటు బ్యాంకు 1.30 శాతానికి పెరిగింది. వైసీపీకి 2024 ఎన్నికల్లో 39.37 ఓటు బ్యాంకు లభించింది. ఇప్పటికి అది 35% పడిపోయింది. జనసేనకు నాడు ఓటు బ్యాంకు 8.53 శాతం గా ఉంది. ఇప్పుడు అది తొమ్మిది శాతానికి చేరుకుంది. మొత్తంగా 0.47 ఓటు శాతం పెరిగింది. బిజెపికి 2.83 శాతం ఉండగా.. ఇప్పుడు అది 3.5 జీరోకి జరిగింది. మొత్తంగా 0.67 శాతం ఓటు బ్యాంకు పెరిగింది. ఇక ఇతరులు 3.67 నుంచి 5.60 వరకు శాతాన్ని పెంచుకున్నారు.మొత్తంగా మూడు పార్టీల ఓటు షేర్ దాదాపు 57% నుంచి 59.4 శాతానికి చేరుకుంది. అధికారులకు వచ్చిన తర్వాత ఓటు బదిలీ మరింత బలపడింది. 4.37 పాయింట్ల ఫలితమే ఈ సర్వేలో అతిపెద్ద మార్పు. ఓటు షేర్ 35% పడిపోయింది. రఫ్పా రఫ్పా నినాదాలు మాత్రమే చెబుతున్న వైసిపి నాయకులు.. ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ఈ సమస్య ఎదురయిందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా పకడ్బందీగా వ్యవహరించకపోతే 35 శాతం ఓటు బ్యాంక్ కూడా తగ్గిపోతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ గణాంకాలు చూస్తే వైసిపి కోల్పోవడం కష్టంగానే కనిపిస్తోంది.వైసిపి కోల్పోయిన ఓట్లలో కొంత భాగం ఇతరుల వైపు వెళ్ళింది. అటు కూటమి.. ఇటు వైసీపీ మీద అసంతృప్తితో ఉన్నవారు కాంగ్రెస్ లాంటి ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. ఎమ్మెల్యేలలో లోకేష్.. కోటం.. పవన్ కళ్యాణ్ వరుసగా టాప్ మూడు స్థానాలలో ఉన్నారు. ఇక వైసిపి ఎమ్మెల్యేలలో చివరికి జగన్ తో ఎవరూ పెద్దగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెంగళూరు నుంచి వచ్చిన తర్వాత మాత్రమే జగన్ పులివెందులలో హడావిడి చేస్తున్నారని.. ఆ తర్వాత జనాల బాధలను పట్టించుకునేవారు లేరని సర్వేలో తేలింది.మంత్రులుగా ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ పిఠాపురం విషయంలో.. లోకేష్ మంగళగిరి విషయంలో మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. చంద్రబాబు అయితే కుప్పం విషయంలో వారానికి రెండు రోజులు సమయం కేటాయిస్తున్నారని.. ముఖ్యమంత్రిగా ప్రతిరోజు కుప్పం వెళ్లడం సాధ్యం కాదు కాబట్టి.. ఆయన నియమించుకున్న ప్రతినిధుల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పం విషయంలో చంద్రబాబు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. అందువల్లే ఆయన పనితీరు కూడా అద్భుతంగా ఉందని ఈ సర్వేలో తేలింది.

రాజకీయాల్లోకి కేకే

దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా చిత్రవిచిత్రమైన నంబర్లతో, సర్వేల పేరుతో సోషల్ మీడియాలో విపరీతమైన హంగామా సృష్టించిన కేకే సర్వేస్ అధినేత కిరణ్ కొండేటి ఇప్పుడు నేరుగా రాజకీయ రంగప్రవేశానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు తెరవెనుక కూర్చుని ఓట్ల శాతం, సీట్ల లెక్కలంటూ గాల్లో మేడలు కట్టిన ఆయన.. ఇప్పుడు నేరుగా రాజకీయ రంగంలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అర్హులైన ప్రజలను కుల, మత, జాతి విభేదాలు లేకుండా ప్రోత్సహించడానికే ఏకం అనే ప్లాట్‌ఫామ్‌ను తీసుకొస్తున్నామని ప్రకటించారు. పంచాయతీ, మండల పరిషత్ నుంచి మొదలుపెట్టి రానున్న రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ వంటి అన్ని రకాల ఎన్నికల్లోనూ ఈ వేదిక తరఫున అభ్యర్థులను నిలబెడతామంటూ విజయవాడ స్టార్ హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు.గతంలో ఏదో ఒక ఎన్నికల ఫలితాన్ని అంచనా వేసి లైమ్‌లైట్‌లోకి వచ్చినప్పటికీ.. ఆ తర్వాత ఆ క్రెడిబిలిటీని సోషల్ మీడియాలో, పొలిటికల్ సర్కిల్స్‌లో క్యాష్ చేసుకునేందుకు ఆయన పడ్డ పాట్లు అందరికీ తెలిసిందే. సర్వే నంబర్ల పేరుతో పక్కా సైంటిఫిక్ స్టడీలని నమ్మబలుకుతూ ఇచ్చిన లెక్కలు పలుమార్లు తలకిందులై తీవ్ర ఎదురుదెబ్బలు తగిలాయి. జూబ్లిహిల్స్ ఎన్నికల ఫలితంతోనే ఆయన మరో ఆరా మస్తాన్ అని అందరికీ క్లారిటీ వచ్చేసింది. సొంత విశ్వసనీయతపై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తడంతో, ఇక సర్వేల పేరుతో విశ్లేషణలు చెబితే ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరనే వాస్తవాన్ని గుర్తించే.. ఈసారి డైరెక్ట్‌గా తానే ఒక పార్టీ లేదా రాజకీయ వేదికను తెరపైకి తెస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలంటే గ్రామస్థాయిలో గ్రూపు తగాదాలు, భారీ ఆర్థిక వనరులు, బలమైన కేడర్‌తో ముడిపడి ఉండే వ్యవహారం. అలాంటి చోట కేవలం ఏకం అనే ఒక వేదికను సృష్టించి, ఆసక్తి ఉన్న వారికి టికెట్లు ఇస్తామంటే గ్రామాల్లో ఓట్లు రాలతాయా అన్నది కనీస ప్రశ్న. ఎన్నికలంటే గ్రామస్థాయిలో గ్రూపు తగాదాలు, భారీ ఆర్థిక వనరులు, బలమైన కేడర్‌తో ముడిపడి ఉండే వ్యవహారం. అలాంటి చోట కేవలం ఏకం అనే ఒక వేదికను సృష్టించి, ఆసక్తి ఉన్న వారికి టికెట్లు ఇస్తామంటే గ్రామాల్లో ఓట్లు రాలతాయా అన్నది కనీస ప్రశ్న.

పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఇటీవలే ఈ 3 లక్షల ఇళ్లను కేటాయించింది. దీంతో ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి నాటికి మరో 4.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఈ కార్యక్రమంతో పాటు, గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టుకు కూడా చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, సీఎస్ఐఆర్-సీబీఆర్ఐ (రూర్కీ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో 177 ఇళ్లను నిర్మించనున్నారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా అత్యంత వేగంగా, తక్కువ శ్రమతో నిర్మాణం పూర్తి చేయడం, నిర్మాణ వ్యర్థాలను తగ్గించడం, నాణ్యత, పటిష్ఠతను పెంచడం సాధ్యమవుతుందని అధికారులు వివరిస్తున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

సీఎం చంద్రబాబు ఆదివారం ఉదయం 10:15 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 10:35 గంటలకు బుర్రిపాలెం చేరుకుంటారు. ఉదయం 10:40 గంటలకు 3డీ ఇళ్ల నిర్మాణ పైలట్ ప్రాజెక్టుకు భూమిపూజ చేసి, అనంతరం లబ్ధిదారులతో సమావేశమవుతారు. 11:10 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1:35 గంటలకు తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

-మొదటిపేజీ తరువాయి

పరిధిలోని 29 గ్రామాల్లో 2014-19 మధ్య గ్రామకంఠం కింద పరిగణించిన భూములను భూసమీకరణ నుంచి మినహాయించారు. రాజధాని ప్రకటన చేసే నాటికి ఉన్న గ్రామకంఠాలతో పాటు విస్తరించిన ప్రాంతాలను ఉపగ్రహ చిత్రాలు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా గుర్తించారు. వాటితో పాటు గ్రామాలను ఆనుకుని ఉన్న పొగాకు బ్యారెన్‌లు, పశువుల కొట్టాలు తదితర నిర్మాణాలను కూడా నిబంధనల మేరకు మినహాయింపుగా పరిగణించారు. ఇందుకుగానూ సీఆర్డీఏ కొన్ని నిబంధనలు రూపొందించింది.

698 దరఖాస్తులు 17 మందికే అర్హత

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ స్థలాలను గ్రామకంఠాలుగా పరిగణించి భూసమీకరణ నుంచి మినహాయించాలని 698 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వీటి పరిశీలనకు ప్రభుత్వం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిటీ 17 మందికి మాత్రమే మినహాయింపు ఇచ్చేందుకు అర్హత ఉందని తేల్చింది. దీంతో దరఖాస్తు చేసుకున్న మిగతా రైతుల్లో అసంతృప్తికి కారణమైంది.

గత మినహాయింపులపై ఆరోపణలు

2014-19 మధ్య కొందరికి నిబంధనలకు విరుద్ధంగా గ్రామకంఠాల నుంచి మినహాయింపులు ఇచ్చారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు సీఆర్డీఏ అధికారులు లబ్ధిదారులతో కుమ్మక్కయ్యారంటూ వారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ సీఎంతో చర్చించగా, గతంలో ఇచ్చిన మినహాయింపులన్నీ పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. మరోవైపు గ్రామకంఠాల మినహాయింపులపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 2014 డిసెంబరు 8ను కటాఫ్ తేదీగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిగణించినట్లు వెల్లడించింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తేదీ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించారు. అపరిష్కృత దరఖాస్తుల పరిశీలనకు 2026 జనవరిలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని సీఆర్డీఏ స్పష్టం చేసింది.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్.

రాయచోటి : అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్ అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాష పేర్కొన్నారు. శనివారం రాయచోటి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గాజుల ఖాదర్ బాషా మాట్లాడారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లె హార్టికల్చర్ హబ్ సభకురాయచోటి నుండి తండోపతండాలుగా ప్రజలు రైతులు. తరలి వెళ్లారని వివరించారు.రాయలసీమలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు హార్టికల్చర్ హబ్ ఎంతో బలం. చెప్పారు.మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నుండి పెద్ద ఎత్తున మదనపల్లె నందు జరిగిన హార్టికల్చర్ హబ్ సభకు తరలివచ్చిన ప్రజలు మరియు రైతులు కు హృదయపూర్వక అభినందనలు నమస్కారములు గాజుల ఖాదర్బాషా తెలియజేశారు..రాయలసీమలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు హార్టికల్చర్ హబ్ ఎంతో బలమని తద్వారా ఉద్యాన పంటలకు మార్కెట్ గిట్టుబాటు ధరలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు హార్టికల్చర్ హబ్ తో ఒకపక్క రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని దీనివల్ల రాయలసీమలోని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రపంచ చరిత్రలోనే ఏ దేశంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కృషితో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు ఒక చారిత్రాత్మకమైన విషయమని ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యం రాయలసీమను రతనాల సీమగా చూడాలన్నది ఆయన లక్ష్యం అని తెలిపారు దేశానికే వెన్నుముకా రైతులని రైతులు సంతోషంగా ఉండాలని రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే నినాదంతో అన్నదాతకు ప్రయోజనం చేకూర్చేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులునారా లోకేష్ బాబు యొక్క కృషితో రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ కి కష్టపడి ఒప్పించి మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు కూడా శంకుస్థాపన చేయడం 2026 అక్టోబర్ టు సీమ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో ముందుకు వెళుతుందని రాయలసీమను ఒకపక్క వాటర్ సెక్యూర్డ్ రీజియన్ గా తీర్చిదిద్దే ప్రయత్నం కూడా చేస్తున్నారని తెలిపారు రైతుల కుటుంబంలో చంద్రబాబు నాయుడు పుట్టినారు కాబట్టి ఆయనకు రైతుల కష్టాలు బాగా తెలుసు అని 1997లోనే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతులకు చంద్రబాబు పరిచయం చేశారని చెప్పారు ఎన్నో పత్రికలలో చంద్రబాబు చూపించిన విధులను చూసి చంద్రబాబును వాటర్ మాన్ గా రాస్తే వైసిపి పార్టీ ఓర్వలేక నానా దుర్భాష పదజాలాలు వాడినారని తెలిపారు ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు చంద్రబాబు నాయుడు పరిపాలనపై నమ్మకంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని చంద్రబాబు నాయుడు ఒక్కరే రైతుల గురించి రాత్రింపగలు ఆలోచిస్తున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు అప్పుల్లో కురుకుపోయారని వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మొదటి స్థానంలో అప్పుడు ఉన్నదని ఇప్పుడు ప్రతి రైతు హాయిగా చంద్రబాబు నాయుడు దీవెనలు అందిస్తున్నారని తెలిపారు తీవ అన్నదాత సుఖీభవ కింద ప్రతిరైతు ఖాతాలో 20000 రూపాయలు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు అలాగే రాయచోటి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ తో వైసీపీ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు అలాగే రాయచోటి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ తో వైసీపీ పార్టీలో వణుకు పుట్టిందన్నారు.

కమల్ అమృత్ వాణి-275

స్మితేన హృదయం జేతుం శక్యతే న ధనేన హి।
ప్రసన్నవదనం లోకే సాహార్దస్య ప్రకాశకమ్ ॥
తాత్పర్యం. క చిరునవ్వు మనిషికి ఇచ్చే బహుమతుల్లో అత్యంత సులభమైనది.దానికి ధనం అవసరం లేదు,కానీ దాని ప్రభావం ఎంతో గొప్పది. మనస్ఫూర్తిగా పలికిన చిరునవ్వు ఎదుటివారి ఆందోళనను కొంతైనా తగ్గించగలదు.మన ముఖంలోని ప్రసన్నత మన చుట్టూ ఉన్న వాతావరణాన్నీ మార్చగలదు. అందుకే పరిస్థితులు ఎలా ఉన్నా

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'



సమస్య మీది- పరిష్కారం నాది

-వైయస్ మనోహర్ రెడ్డి సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలు ఏదైనా సరే పరిష్కార మార్గం చూపే విధంగా ముందుంటానని మాజీ పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వీధి దీపాలు వెలగక అంధకారంలో ఉన్నటువంటి విషయాన్ని ఆ ప్రాంతవాసులు వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సత్వరమే తన సొంత నిధులతో వీధి దీపాల మరమ్మతులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు ముందుగా వైయస్ మనోహర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవి అవార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, మెడికల్ క్యాంపులుని

-కసనూరు, సింహాద్రిపురంలో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ & మెడికల్ క్యాంపులుని

-క్యాంపులను ప్రజలు పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలి

-పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 3



ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు అంకితమైన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ సహకారంతో, మాజీ ఎమ్మెల్సీ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలోలి ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ & మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నారు పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులను ప్రజలు పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కసనూరు గ్రామంలో అక్టోబర్ 5, 2026న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల (ప్రభుత్వ పాఠశాల)లో, సింహాద్రిపురంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి)లో ఈ క్యాంపులు నిర్వహించనున్నారు. క్యాంపులు రెండు ప్రాంతాల్లోనూ ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతాయి.లి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9515161671 । 9121518966 6366345160

ఆంజనేయ కరుణించవయ్యా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్ధు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన శనివారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 3



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ముర్రాటి చిశీతల గ్రామంలో మామ పై అల్లుడు కత్తితో విచక్షణారహితంగా దాడి.

-ఘటనలో మృతి చెందిన మామ రాజబాబు 46 మృతి..

-పరారీలో అల్లుడు ప్రదీప్...

లింగాల క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 3





లింగాల మండలం ముర్రాటి చింతల గ్రామంలో శుక్రవారం రాత్రి దారుణ హత్య జరిగింది. వివరాల్లోకి వెళితే లింగాల మండలం ముర్రాటి చింతల గ్రామానికి చెందిన అంకే రాజబాబు కుమార్తెను వేంపల్లె ప్రాంతానికి చెందిన వ్యక్తికిచ్చి వివాహం చేశారు. అల్లుడు వేధిస్తున్నాడనే కారణంతో వారం రోజుల క్రితం కుమార్తెను పుట్టింటికి తీసుకొచ్చారు. శుక్రవారం రాత్రి 10:30 గంటల ప్రాంతంలో అల్లుడు మరో వ్యక్తితో కలిసి ముర్రాటి చింతలకు వచ్చి భార్యను పంపాలని గొడవపడ్డాడు. దీంతో రాజబాబు "ఉదయం మీ తల్లిదండ్రులతో మాట్లాడతా, ఇప్పుడు పంపను" అని చెప్పారు. ఆగ్రహంతో అల్లుడు కత్తితో మామ రాజబాబుపై 4 సార్లు దాడి చేశాడు.. తీవ్రంగా గాయపడిన రాజబాబును పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాలపై పోలీసులు దర్యాప్తు

కార్యకర్తల కష్టాన్ని గుర్తించుకుంటాం, గుర్తింపునిస్తాం

-కార్యకర్తల కృషితోనే పార్టీ విజయం

-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3





రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తల కష్టాలను గుర్తించుకుని గుర్తింపునిస్తామని కార్యకర్తల కృషితోనే పార్టీ విజయతీరాలకు చేరుతుందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని వైయస్ మనోహర్ రెడ్డి నివాసం నందు మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ఇన్చార్జులు మరియు ఇతర ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే 27వ వార్డు కు సంబంధించి నేతలు లక్ష్మీ భార్గవి మరియు శ్రీరామ్ సుబ్బయ్య తదితరులతో పలు విషయాలను చర్చించి అనంతరం పార్టీ కేటాయించినటువంటి వివిధ హోదాలతో కూడినటువంటి గుర్తింపు కార్డులను కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కూటం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు పులివెందుల ప్రాంతంపై చూస్తున్న వివక్షను, వైకాపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని, నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఆయా అవార్డులలో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ కన్వీనర్ హోల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, మా కౌన్సిలర్ కోడి రమణ, శ్రీరామ సుబ్బయ్య రమేష్ సోముడ పద్మనాభ రాజు, ఓ రసూల్, మేరీ, శివ పార్వతి, గంగాదేవి, అరు రెడ్డి, అరుణ్ కుమార్, ప్రతాప్, దాసు మరియు ఇతర 27వ వా వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఈ.సి.గంగిరెడ్డి కి నివాళులు అర్పించిన వైయస్ భారతి

-పేదలకు చేసిన వైద్య సేవలు చిరస్మరణీయం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3





పేదల పట్ల అపారమైన సేవాభావంతో జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ వైద్యులు దివంగత డాక్టర్ ఈ.సి.గంగిరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతికి కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శనివారం డాక్టర్ ఈ.సి. గంగిరెడ్డి సతీమణి డాక్టర్ సుగుణమ్మ,ఆయన కుమార్తె, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతీ రెడ్డి, కుమారుడు డాక్టర్ దినేష్ రెడ్డి తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

-ఈ సందర్భంగా వైఎస్ భారతి రెడ్డి మాట్లాడుతూ

పులివెందులలో నాలుగు దశాబ్దాలకు పైగా వైద్య వృత్తిని అందించారు. ఆయన హస్తవాసి మంచిదని, ఎలాంటి రోగమైనా ఇట్టే నయమవుతుందని ప్రజలగాఢమైన నమ్మకం. పులివెందుల చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాక రాయలసీమలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుండి కూడా రోగులు ఆయన వద్దకు చికిత్స కోసం వచ్చేవారు. భాకరాపురంలో దినేశ్ నర్సింగ్ హోమ్ (గంగిరెడ్డి హాస్పిటల్)ను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, నిస్వార్థంగా ప్రజలకు విశేష వైద్య సేవలందిస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ ఈ.సి. గంగిరెడ్డి అని కొనియాడారు. పేద ప్రజలకు వైద్యం చేరువ చేయడంలో ఆయన చూపిన అంకితభావం,మానవతా విలువల నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజ వైద్యుడిగా ఆయన అందించిన సేవలు ప్రజల హృదయాల్ ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు,స్థానిక ప్రముఖుల పాల్గొని నివాళులర్పించారు.

మురుగు నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం

-స్థానికుల విజ్ఞప్తికి స్పందించి పనులు చేయించిన తూగుట్ల మధుసూదన్‌రెడ్డి

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 3



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ వెనుక వైపు వీధిలో నెలకొన్న డ్రైనేజీ, మురుగు నీటి సమస్యకు టీడీపీ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి చొరవతో దీర్ఘకాలిక పరిష్కారం లభించింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో మురుగు కాలువ పొంగిపొర్లడంతో కలుషిత నీరు ఇళ్లలోకి చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు తూగుట్ల మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి నీటిని బయటకు వంపే చర్యలు చేపట్టించారు. అయితే వర్షాలు కురిసిన ప్రతిసారీ సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దగ్గరుండి ఛాంబర్ ఏర్పాటు చేయించడంతో పాటు, మురుగు కాలువ నుంచి నీరు ఇళ్ల వైపు రాకుండా గోడ నిర్మించారు. అలాగే మురుగు నీరు సక్రమంగా కాలువలోకి వెళ్లేలా పైపులైన్ ఏర్పాటు చేయించి సమస్యకు పరిష్కారం చూపించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ వర్షాల సమయంలో ఇళ్లలోకి మురుగు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించినందుకు తూగుట్ల మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే దాని పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సైక్ అక్రమ్ 28వ వార్డు టీడీపీ ఇంచార్జి, ఫిజియోథెరపీ డాక్టర్ సాయి కిషోర్, అసిఫ్ శ్రీనివాసులు, నామా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ భావంతో రోగులకు సేవలు అందించిన వ్యక్తి ఈ సి గంగిరెడ్డి





-ఈనీ గంగిరెడ్డి వర్ధంతి- సేవా కార్యక్రమాలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3

నిస్వార్థ భావంతో రోగులకు సేవలందించిన డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆయన పులివెందుల ప్రజల హృదయాల్లో శిపేదల డాక్టర్‌గారి స్థానం సంపాదించుకున్నారని, పులివెందుల మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీనివాస హాల్ దగ్గర వైసిపి నాయకులు మెకానిక్ శేఖర్ సుభాష్ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటు చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హోల్ గంగాధర్ రెడ్డి, నూరు బాషా రాష్ట్ర అధ్యక్షుడు కూతురు రసూల్, మున్సిపల్ పట్టణ వైస్ కన్వీనర్ పార్లపల్లి కిషోర్, గ్రూవ్ ఆఫ్ టెంపుల్ చైర్మ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణల చేతుల మీదుగ చేతుల మీదుగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,నాగరాజు చంద్రమౌళి ఎక్స్ టెంపుల్ చైర్మ యారవ వెంకటసుబ్బయ్య ఇతర వైఎస్ఆర్సిపి లీడర్లు కార్యకర్తల తదితరులు పాల్గొనడం జరిగింది.

పేదల ఇళ్ల నిర్మాణంలో వైకాపా, టిడిపి దొందూ దొందే

-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3





పేదల ఇళ్ల నిర్మాణంలో అటు వైకాపా ఇటు టిడిపి దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులు పులివెందులలోని జగనన్న మెగా లేఅవుట్ ఇళ్ల కాలనీ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతి మనిషికి,ప్రత్యేకించి పేదవానికి జీవితాశయం అన్నారు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని 1975లోనే వాటి ప్రధానమంత్రి,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఇందిరమ్మ ప్రారంభించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో అందరికీ ఇల్లు అనే అంశాన్ని చేర్చడం జరిగింది. ఇందిరమ్మ స్ఫూర్తితో 2004 - 2014 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 60 లక్షల ఇల్లు పేదలకు నిర్మించి ఇచ్చాయి. రాష్ట్ర విభజన అనంతరము ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ లో అటు టిడిపి ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. అందుకు మచ్చుతునక పులివెందుల మెగా లేఅవుట్ ఇల్ల నిర్మాణ కాలనీ అన్నారు.ఈ మెగా లేఅవుట్ కాలనీలో 6950 ఇల్లు మంజూరయ్యాయి. ఇళ్ల నిర్మాణాన్ని రా ఫ్రీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కొమెర రామచంద్ర సంస్థ, శ్రీ వినాయక కన్ష్ట్రక్షన్స్, డిఇని ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే నాలుగు ఏజెన్సీలకు ఇవ్వడం జరిగింది.వైకాపా పాలన ముగిసినాటికి 6950 ఇళ్లకు గాను కేవలము 951ఇల్లు మాత్రమే పూర్తయ్యాయి. వాటిలో ఒక్కరు కూడా చేరలేదు. 1735 ఇల్లు పునాది స్థాయిలో, 1988 ఇల్లు రూఫ్ లెవెల్లో, 1920 ఇళ్ళు ఆర్సి లెవెల్లో ఉన్నాయి. ఖర్చు మాత్రం 89 కోట్ల రూపాయలు అయింది. మౌలిక సదుపాయాలైన అంతర్గత రహదారులు, డ్రైనేజీ పనులు మొదలే కాలేదు . రాష్ట్రంలోచంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ వనులు అక్కడే నిలిచిపోయాయి.పూచిక పుల్ల వని కూడా జరగలేదు.ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు.అసలు ఈ కాలనీ గురించే పట్టించుకోలేదు.నిర్మాణం పూర్తి అయిన ఇల్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఖర్చుపెట్టిన 89 కోట్ల రూపాయల ప్రజాధనం రాళ్లపాలయింది. చంద్రబాబు నేతృత్వంలో కూటమిప్రభుత్వం వచ్చాక ఈ 27 నెలల్లో గ్రామీణ ప్రాంతాలలోఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు. పులివెందుల పట్టణంలో గానీ, పులివెందుల నియోజకవర్గంలో గానీ జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ పాలనలోనే జరిగింది. అటు వైకాపా,ఇటు కూటమి ప్రభుత్వాలు పులివెందుల పట్టణానికి, పులివెందుల నియోజకవర్గానికి చేసింది శూన్యం.ప్రతిష్టాత్మకమైన జేఎన్టీయూ కళాశాల, భూగర్భ డ్రైనేజీ,రింగ్ రోడ్డు నిర్మాణం, బటర్ఫ్లై దీపాలు, శిల్పారామం,,అంతర్జాతీయ పశు వరిశోధన కేంద్రం, సిమెంట్ రోడ్లు,పులివెందుల నుండి కడప వరకు నాలుగు వరుసల బీటీ రోడ్డు, చిత్రావతి రిజర్వాయర్ పూర్తి కావడం,లింగాల కెనాల్ పైడిపాలెం రిజర్వాయర్ పూర్తి కావడం,పులివెందుల బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ, ట్రిపుల్ ఐటీ ఏర్పాటు ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా కాంగ్రెస్ పాలనలోనే జరిగాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పులివెందుల మెగా లేఅవుట్ ఇళ్ల కాలనీ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరు నెలల లోపల పూర్తిచేసి పేదలకు ఇవ్వాలని తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల శాఖ అధ్యక్షుడు ఖాదర్ భాషా,, లింగాల మండల శాఖ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు,అనూష, చంద్రబాబు నాయుడు, జిలానీ,శంకర్,నాగరాజు, వెంగల్ రెడ్డి, నూర్ భాషా, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,వేమయ్య,బద్రి,రాఘవయ్య, రాజేష్,హౌసింగ్ డిఈ వాసుదేవ రెడ్డి, హౌసింగ్ ఏయి రామసూరారెడ్డి, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధాబాల్లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీలు

-చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

-డీఎస్పీ బి. మురళీ నాయక్

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 3





జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ బి.మురళీ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వట్టణ పరిసరాల్లోని వలు ధాబాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేవట్టారు.?ఈ తనిఖీల్లో భాగంగా ధాబాల్లోని భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు,అక్రమ మద్యం విక్రయాలు,ఇతర నిషేధిత కార్యకలాపాలపై ఆరా తీశారు.?ఈ సందర్భంగా డీఎస్పీ మురళీ నాయక్ మాట్లాడుతూ ధాబా నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఆస్కారం ఇవ్వకూడదని హెచ్చరించారు.ధాబాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా లేదా అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వృషభావలేశ్వరస్వామికి వెండి వడ్డాణం కానుక

-రూ.లక్ష విలువైన 443 గ్రాముల వెండి దశావతార వడ్డాణం సమర్పణ

వేంపల్లె అక్టోబరు 3 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని పాపాఘ్ని నదీ తీరంలో ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వరస్వామి (శ్రీ వేంకటేశ్వరస్వామి) వారికి భక్తులు విలువైన వెండి కానుకను సమర్పించారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు వట్టణానికి చెందిన ఎలిగండ్ల బాలయ్య, ఆయన ధర్మపత్ని సుశీల, కుమారులు ప్రదీప్‌కుమార్, ఆయన ధర్మపత్ని విజయవాణి, భరత్ కుటుంబ సభ్యులు సుమారు రూ.లక్ష విలువైన 443 గ్రాముల వెండి దశావతారాలతో కూడిన వడ్డాణాన్ని స్వామివారికి కానుకగా సమర్పించారు.దాతలు సమర్పించిన వెండి వడ్డాణాన్ని ఆలయ అధికారులు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీహరి ప్రవీణ్ ఆలయ సాంప్రదాయం ప్రకారం దాతల సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ పాల్గొన్నారు. స్వామివారి పట్ల భక్తితో విలువైన కానుకను సమర్పించిన దాతల కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు అభినందించారు. కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ పర్యవేక్షించారు.



జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల ప్రారంభానికి సీఎం రాక

-ప్రొద్దుటూరులో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

-క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి

ప్రొద్దుటూరు కదిలించే వార్తఅక్టోబర్ 03





జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన ప్రొద్దుటూరు పర్యటనకు రానున్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్,ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు కడప జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో వరిశీలించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులకు,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.హెలిప్యాడ్ ప్రదేశం,సభా ప్రాంగణం,వాహనాల పార్కింగ్ ప్రాంతం,భద్రతా ఏర్పాట్లతో పాటు ప్రజలు,కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.?జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని,ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు,కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి ముఖ్య నాయకులు,అధికారులు పాల్గొన్నారు

సేవా కార్యక్రమాలతో ఈసీ గంగిరెడ్డి 6 వ వర్ధంతి వేడుకలు

ఎందరో చిన్నారుల చిరునవ్వులకు ఆధ్యుడు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 3





ఈసీ జీవితకాల వైద్య వృత్తిలో ఎందరో చిన్నారుల చిరునవ్వులకు ఆధ్యుడు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆరవవర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని పార్నపల్లె రోడ్డు సమీపంలో ఉన్న మానసిక వికలాంగుల కేంద్రంలో వైకాపా చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పులివెందుల ప్రజలకు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అందించిన సేవలను వలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జ్ దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మైనారిటీ నేత రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లెకిషోర్, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, రిషికేశవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి ఈశ్వరయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారుఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్ భారతి తో మైనార్టీ నేత నూరుల్లా భేటీ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డితో పులివెందుల మైనారిటీ నేత నూరుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని పులివెందులకు చేరుకున్న వైయస్ భారతీ రెడ్డి డాక్టర్ ఈసీ గంగిరెడ్డి కి ఘన నివాళుల అనంతరం పలువురు నేతలతో ఆమె మర్యాదపూర్వకంగా కలవగా వాటిలో భాగంగానే మైనార్టీ నేత నూరుల్లా భేటీ కాగా స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీ సోదరుల మద్దతు లభించేలా కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం మోడల్





లింగాల కదిలించే వార్త అక్టోబర్ 3

కడప జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ యస్ వి ప్రవీణ్ సూచనలు ప్రకారం లింగాల మండలం లింగాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ నిపుణులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఎలాంటి విషపూరిత రసాయన మందు లు వాడని కూరగాయలు ఆకుకూరలు తింటూ ఆదాయాన్ని పొందే మోడల్ రైతు నిరంతరం ఎనీ టైం మనీ వచ్చేలా ఈ విధంగా ఈ మోడల్ ను రూపొందించడం జరిగింది. అంటే 15 రోజులకు ఆకుకూరలు 60 నుండి 90 రోజులకు గడ్డ జాతి అదే విధంగా నెల నుండి రెండు నెలలకు కూరగాయలు వచ్చేలా మోడల్ రూపాకల్పన ఆకుకూరల్లో మెంతి, కొత్తిమీర,పాల లాకు, చుక్కకూర,గడ్డ జాతిలో బీట్రూట్, క్యారెక్టర్,ముల్లంగి,కాయగూరలు లో మొటిక,బెండ,టమోటా, మిరప, వంగ, తీగ జాతిసొర, బీర లాంటి పంటలను పెట్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జయ నాయక్, ఐసిఆర్పి శోభారాణి,యశోద, రమణ రైతులు లోకేశ్వర్ రెడ్డి చంద్రకళ హాజరు కావడం జరిగింది

దుర్గమ్మపై భక్తుల విశ్వాసం

-అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ఆరోగ్యం మెరుగుపడిందంటున్న భక్తుడు




వేంపల్లె అక్టోబరు 3 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని సాయినగర్‌లో కొలువైన శ్రీ దుర్గమ్మ దేవస్థానంపై భక్తుల్లో విశేష విశ్వాసం నెలకొంది. అమ్మవారిని నిత్యం దర్శించుకుని పూజలు నిర్వహిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని పలువురు భక్తులు విశ్వసిస్తున్నారు.వేంపల్లెకు చెందిన చిట్టెంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తాను డయాలసిస్‌తో బాధపడుతున్నానని, మార్చిలో సాయినగర్‌లో శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో అమ్మవారిని ప్రతిష్ఠించినప్పటి నుంచి ప్రతిరోజూ సాయంత్రం ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకుని గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆరోగ్యం మెరుగుపడాలని అమ్మవారిని ప్రార్థించేవాడినని తెలిపారు. గతంలో వారానికి రెండుసార్లు డయాలసిస్‌కు వెళ్లేవాడినని, అయితే గత మూడు నెలలుగా తన ఆరోగ్యం మెరుగుపడటంతో డయాలసిస్‌కు వెళ్లడం లేదని ఆయన పేర్కొన్నారు.అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలవడం వల్లే తన ఆరోగ్యంలో మార్పు వచ్చిందని వేణుగోపాల్‌రెడ్డి విశ్వసిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన ఆలయ ప్రాంగణంలో వెల్లడించారు. కాగా, ఆయన ఆరోగ్యంలో మెరుగుదల కనిపించడంపై వైద్యులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.ఆలయ వ్యవస్థాపకులు మావిరెడ్డి రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో భక్తుడి ఆరోగ్యం మెరుగుపడటం సంతోషకరమన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్న పలువురు భక్తులకు తమ కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు. వివాహం కాని కొందరు యువకులు అమ్మవారిని పూజించిన అనంతరం వివాహాలు జరిగాయని భక్తులు తమ అనుభవాలను చెబుతున్నారని పేర్కొన్నారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారని తెలిపారు. భక్తులు దుర్గమ్మను దర్శించుకుని తమ కోరికలను అమ్మవారికి నివేదించి, ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు.వేంపల్లెకు చెందిన బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య మాట్లాడుతూ దుర్గమ్మ దేవస్థానానికి సంబంధించిన స్థలాన్ని కొనుగోలు చేసి ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయించినట్లు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులతో పోలిస్తే అమ్మవారి ఆశీస్సులతో ఆ స్థలానికి అధిక ధర లభించిందని పేర్కొన్నారు. దుర్గమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమన్నారు.

ఉపాధ్యాయుని తీరుపై ఎంఈఓ కు ఫిర్యాదు

o-విద్యార్థినికి ప్రేమ పాఠాలు నేర్పుతున్న ఉపాధ్యాయుడు

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 03



గాలివీడు మండలం వెలిగల్లు గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినితో బయాలజీ ఉపాధ్యాయుడు వాట్సాప్ చాటింగ్ చేస్తూ, ఫోన్‌లో మాట్లాడుతున్నారంటూ విద్యార్థిని తల్లి ఆరోపించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుడి తీరుపై తల్లి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లినా మార్పు లేదని ఆరోపిస్తూ గురువారం ఎంఈఓ పిల్లి నాగరాజుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంఈఓ పాఠశాలను సందర్శించి వాస్తవాలు తెలుసుకుంటామని తెలిపారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల ప్రవర్తనపై విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు

హార్టికల్చర్ హబ్‌తో రైతాంగానికి మేలు కసిరెడ్డి వెంకట శివారెడ్డి

రాయచోటి

కదిలించే వార్త

అక్టోబర్ 03



మదనవల్లిలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టడం రాయలసీమ రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమైన నిర్ణయమని గాలివీడు మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి అన్నారు. రాయలసీమ ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిందని, ఈ హబ్ ఏర్పాటుతో ఉద్యాన పంటల ఉత్పత్తి, మార్కెటింగ్, నిల్వ, ప్రాసెసింగ్ రంగాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందన్నారు. రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలకు గాలివీడు మండలం టీడీపీ కుటుంబం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మదనవల్లిలో జరిగిన కార్యక్రమానికి గాలివీడు మండలం నుండి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారని తెలిపారు. టీడీపీ కార్యాలయ ఇన్‌చార్జి సాయన్న సాయినాథ్ రెడ్డి, నాయకులు లోకేష్ రెడ్డి, సీనియర్ కార్యకర్త మౌలాలి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వెంకట శివారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

మట్టా సుబ్బలక్షుమమ్మ భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 3



రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్డు, పిండిమిషన్ సందులో నివాసముంటున్న శ్రీ మట్టా సుబ్బారావు గారి తల్లి శ్రీమతి మట్టా సుబ్బలక్షుమమ్మ గారు మరణించిన విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు వారి స్వగృహానికి వెళ్లి మట్టా సుబ్బలక్షుమమ్మ గారి భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అపారమైన దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మట్టా సుబ్బలక్షుమమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మట్టా సుబ్బలక్షుమమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

జగన్ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం..

-వైఎస్సార్‌సీపీ హయాంలో దిగువ అబ్బవరానికి విలువైన ప్రజా ఆస్తులు...

-రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామంలోవైఎస్ఆర్ సిపిలో వివిధ హోదాలలో పదవులుపొందిన వారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 3

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు, దిగువ అబ్బవరం గ్రామ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టిన నాయకులు, కార్యకర్తలకు శ్రీకాంత్‌రెడ్డి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో దిగువ అబ్బవరం గ్రామ పరిధిలో క్రికెట్ స్టేడియం, ఎంఐజీ లేఅవుట్ వంటి విలువైన ప్రజా ఆస్తులను నిర్మించామని తెలిపారు. గ్రామంలో 250 కు పైగా పక్కా ఇళ్లను మంజూరు చేసి పేద కుటుంబాలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అప్పటి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేసిందన్నారు.పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ముందుకు సాగాలని శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీలో కార్యకర్తలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తామని, వారికి అప్పగించిన బాధ్యతలకు ఈ గుర్తింపు కార్డులు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.గుర్తింపు కార్డులు పొందిన పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందితే, వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తారని తెలిపారు. పార్టీ గుర్తింపు కార్డు పొందిన కార్యకర్త ప్రమాదంలో మృతి చెందితే రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని పది రోజుల్లోగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామనిపేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావిస్తూ, వారి సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు



తిరుపాల్ నాయుడు, నాయకులు ఎం.వెంకట్రామిరెడ్డి, శ్రీధర్‌రె సుబ్రమణ్యం, వెంకటరమణ, చిన్నరవి, మల్‌రెడ్డి, రామ్మోహన్‌రె వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, చిరంజీవి, రవి, సాయిరాం, ఓబులే తదితరులు పాల్గొన్నారు.

గండి క్షేత్రంలో నిత్యాన్నదానానికి రూ.25,116 విరాళం

-ఎర్రవంకపల్లికి చెందిన జయరామిరెడ్డి కుటుంబ సభ్యుల సేవాభావం

గండి అక్టోబరు 3 (కదిలించే వార్త):



గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఎర్రవంకపల్లి వాస్తవ్యులు డి. జయరామిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి రూ.25,116 విరాళాన్ని స్కానర్ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, చైర్మన్ కల్లూరు వెంకటస్వామి దాత కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం వారికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు.నిత్యాన్నదాన పథకానికి భక్తులు అందిస్తున్న విరాళాలు మరింత మందికి అన్నప్రసాదం అందించేందుకు దోహదపడుతున్నాయని దేవస్థానం అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గండి వీరాంజనేయస్వామిని దర్శించుకున్న టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

-ఆలయ చరిత్ర, విశిష్టతలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ

గండి అక్టోబరు 3 (కదిలించే వార్త):



గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానాన్ని శనివారం టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, ఆలయ అర్చకులు కేసరి రాజా రమేష్, దేవస్థానం చైర్మన్ కల్లూరు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా గండి క్షేత్రం విశిష్టత, ఆలయ చరిత్ర, స్వామివారి మహిమలకు సంబంధించిన వివరాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు.గండి క్షేత్రం ఎంతో పవిత్రమైనదని, రాయలసీమ ప్రాంతంలోనే విశేష ప్రాచుర్యం పొందిన ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలిచిందని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణం, స్వామివారి మహిమలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-చిత్తూరు ఎంపీ ప్రసాదరావు పిలుపు

చిత్తూరు కదిలించే వార్త అక్టోబర్ 3



చిత్తూరు జిల్లా కార్వేటినగరం పర్యావరణ పరిరక్షణలో చెట్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు శనివారం జి.డి. నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరంలోని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నాగేశ్వర రాజు వ్యవసాయ క్షేత్రాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో శ్రీగంధం మొక్కను నాటి, నీరు పోశారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి మరియు భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి పెద్ద ఎత్తున వృక్షోపణ జరగాలన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, అందుకోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటడాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నాగేశ్వర రాజు ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నేపల్లి పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా సుష్మకుమారి



కడప అక్టోబర్ 3 కదిలించే వార్త

అట్లూరు మండలంలోని చెన్నేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా పిట్ట సుష్మకుమారి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో ఆమె పేరును ప్రతిపాదించగా, సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుష్మకుమారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి చైర్మన్‌గా ఎన్నుకున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పనకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. సుష్మకుమారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు అభినందించారు.

దోమల లార్వాలపై 'కీటక నిఘా'

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 3

కడప జోన్ మలేరియా నివారణ బృందం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పులివెందులలోని నగరిగుట్ట లో 'కీటక నిఘా' (ఎంటమాలజికల్ సర్వైలెన్స్) కార్యక్రమం నిర్వహించారు. జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి హుసేనమ్మ ఆదేశాల మేరకు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య నేతృత్వంలో ఈ క్షేత్రస్థాయి సర్వే జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నేవథ్యంలో దోమల తీవ్రతను శాస్త్రీయంగా అంచనా వేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. సిబ్బంది ఇళ్లలోని నిల్వ నీటిని పరిశీలించి, మూడు ముఖ్య సూచికల ద్వారా లెక్కింపు చేపట్టారని తెలిపారు:

-గృహ సూచిక : లార్వాలు ఉన్న ఇళ్ల శాతం.

పాత్రల సూచిక: డ్రమ్ములు, టైర్లు, కూలర్లలో లార్వాలు ఉన్న పాత్రల శాతం. బెటూ సూచిక: ప్రతి 100 ఇళ్లలో లార్వాలు ఉన్న నీటి



పాత్రల సంఖ్య. డెంగ్యూ, చికెన్ గున్యా ముప్పును ముందే అంచనా వేయడానికి ఇది ఎంతో కీలకం.

-ల్యాబ్ పరీక్షలకు దోమల సేకరణ:

యాస్పిరేటర్లు, ట్రాప్స్ ద్వారా పెద్ద దోమలను సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నామని అధికారులు తెలిపారు. వీటి ద్వారా మలేరియా పరాన్నజీవుల తీవ్రతను (స్పోరోజోయిట్ రేటు), డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ స్థాయిలను (మినిమం ఇన్ఫెక్షన్ రేట్) గుర్తిస్తామన్నారు.



పట్టణ ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండ జాగ్రత్తపడాలని, దోమల నివారణ సిబ్బందికి సహకరించాల సిద్దయ్య కోరారు. ఈ సర్వేలో మలేరియా సిబ్బంది శ్రీనివాసులు సుబ్బరామయ్య మరియు హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ హెప్సిభా ఆరోగ్య కార్యకర్తలు సునీతా, ఆశా కార్యకర్తలు రామీజా రామాంజులమ్మ పాల్గొన్నారు.

ఏషియన్ గేమ్స్ క్రికెట్‌లో పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..

తిరుపతి కదిలించే వార్త 3 అక్టోబర్

తిరుపతిలో బీజేపీ నేతల సంబరాలు. ఏషియన్ గేమ్స్ క్రికెట్ ఫైనల్లో పాకిస్తాన్ జట్టుపై భారత క్రికెట్ జట్టు ఘన విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా తిరుపతిలో బీజేపీ నాయకులు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తపాలా కార్యాలయం వద్ద జాతీయ జెండాలు చేతబట్టి "భారత్ మాతాకీ జై", "వందే మాతరం" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచి భారత జట్టు విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, "ఏషియన్ గేమ్స్‌లో భారత క్రికెట్ జట్టు ప్రదర్శించిన అద్భుత ప్రతిభ ప్రతి భారతీయుడికి గర్వకారణం" అన్నారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ జట్టు పై విజయం తో స్వర్ణ పథకం సాధించడం గర్వకారణం అన్నారు. యువ క్రికెట్ జట్టు దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు" అని పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో క్రీడలకు లభిస్తున్న ప్రోత్సాహంతో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో వరుస విజయాలు సాధిస్తున్నారు" అన్నారు. "భవిష్యత్తులో కూడా ప్రతి రంగంలో భారత్ అగ్రస్థానంలో నిలవాలని, క్రీడాకారులు మరిన్ని విజయాలతో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని ఆకాంక్షిస్తున్నాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, బీజేపీ తిరుపతి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బీజేపీ సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు విగ్రహాల కళ్యాణి, బీజేపీ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, జయంత్ కుమార్, క్రికెట్ అభిమానులు



మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, గురునాథ నాయుడు, శంకర్ రెడ్ సాయిబాబా, రవి బట్, శ్రీకాంత్, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

'నమో సేవా సంకల్ప పాదయాత్ర' గోడపత్రికల ఆవిష్కరణ

కడప అక్టోబర్ 3 కదిలించే వార్త

భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎమ్) జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న 'నమో సేవా సంకల్ప పాదయాత్ర'కు సంబంధించిన గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని దేవుని కడప నుంచి ఒంటిమిట్ట దేవాలయం వరకు ఈ పాదయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్, యువమోర్చా రాయలసీమ ఇన్‌చార్జి సుబ్బరాజు చేతుల మీదుగా పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, బీజేపీ చిత్తూరు జిల్లా



ఇన్‌చార్జి లక్ష్మీనారాయణరెడ్డి, యువమోర్చా సీనియర్ నాయకుడు ఓబులేసు, యువమోర్చా ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ సాయి ప్రసాద్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు

610 గ్రాముల బరువుతో 6 నెలలకే జన్మించిన చిన్నారికి పునర్జన్మ

-అడ్వాన్స్‌డ్ వెంటిలేటర్ హెచ్ఎఫ్ఓయు ద్వారా చికిత్స

-79 రోజుల చికిత్స అనంతరం కోలుకున్నాక డిశ్చార్జి

-ప్రస్తుతం 1570 గ్రాముల బరువుతో చిన్నారి

-ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డా.కె.సద్దాం హుస్సేన్

కడప,అక్టోబర్ 3:- కదిలించే వార్త



నగరంలోని బాలాజీ నగర్ లో ఉన్న కె.ఎస్.హెచ్ పురిటి, చిన్న పిల్లల హాస్పిటల్ లో కేవలం 610 గ్రాములతో జన్మించిన పురిటి బిడ్డకు డాక్టర్ సద్దాం హుస్సేన్ పునర్జీవం పోశారు.మగ శిశువు జన్మించాడని ఆ దంపతులు సంతోషించే లోపే శిశువు అతి తక్కువ బరువుతో పుట్టాడని తెలియడంతో విలవిలలాడిపోయారు.వెంటనే 1 రోజు నవజాత శిశువు ను చికిత్స నిమిత్తం కడప కె.ఎస్.హెచ్. హాస్పిటల్ కు బ్యాగ్ అండ్ ట్యూబ్ వెంటిలేషన్ ద్వారా తీసుకువచ్చారు.ప్రస్తుతం చికిత్స అనంతరం నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు.బద్వేలు మండలంలోని మడకలవారి పల్లె కు చెందిన శిశువు తల్లిదండ్రులు గంగులయ్య,విజయ,వారి బంధువులతో కలిసి ప్రముఖ ప్రముఖ పురిటి,చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కె.ఎస్.హుస్సేన్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగులయ్య, విజయ దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించిన మగ శిశువు సాధారణ బరువు కన్నా తక్కువ బరువుతో పుట్టాడు.ముఖ్యంగా శిశువుకు నెలలు నిండకుండానే సదరు మహిళ ప్రసవించింది.కేవలం 6 నెలలు(12 వారాలు) పూర్తి కాగానే జన్మించాడు. అవయవాలు కూడా సక్రమంగా పనిచేయడం లేదు.తమ ఆసుపత్రి కి వెళ్తే శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని, బరువు పెరుగుతాడని వారి స్వంత ఊరు బద్వేలు,కడప కు చెందిన వైద్యులు సూచించగానే వెంటనే వచ్చారన్నారు.శిశువుకు ఆక్సిజన్ సక్రమంగా అందకపోవడంతో పాటు,బిపి తగ్గుదల,ఫిట్స్ వస్తున్నట్లు గుర్తించామన్నారు.అడ్వాన్స్డ్ వెంటిలేటర్ హెచ్.ఎఫ్.ఓ.యు.లో ఉంచి 10 రోజులు వైద్య చికిత్సలు అందించారన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ధైర్యం చెప్పామన్నారు.మొత్తంగా 79 రోజుల పాటు ఆక్సిజన్ అందిస్తూ,అవసరమైన చికిత్సను అందించామన్నారు.ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా,1570 గ్రాముల బరువుతో ఉండడంతో డిశ్చార్జి చేశామని తెలిపారు.అనంతరం విజయ, గంగులయ్య దంపతులు డా.హుస్సేన్,డా.సుమియ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసానిస్తోంది

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్

చిత్తూరు కదిలించే వార్త అక్టోబర్ 3









నగిరి నియోజవర్గంలో పుత్తూరులోని ఎస్వీ పిసి విద్యా సంస్థలో నిర్వహించిన యువత భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే పుత్తూరు యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసానిస్తోందని, విద్యార్థులు తమ ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ సూచించారు. నగిరి నియోజకవర్గం పుత్తూరు పట్టణంలోని ప్రముఖ ఎస్.వి.పి.సి విద్యాసంస్థలో శనివారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యువత భవిష్యత్తుకు భరోసా" కార్యక్రమానికి చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగిరి శాసనసభ్యులు భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై.., జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, మరియు ఉజ్వల భవితను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ "యువత భవిష్యత్తుకు భరోసా" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత సంక్షేమం, ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను, ఫలాలను అందిస్తోందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే స్పష్టమైన, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తమ భవిష్యత్తుకు బలమైన బాటలు వేసుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గంలోని యువతకు అన్ని రంగాల్లో అండగా ఉంటామని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందుపుచ్చుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా అధునాతన వైద్య సేవలు

·రుద్ర నారాయణ చారిటబుల్ ట్రస్ట్ 'సంపూర్ణ ఆరోగ్య రక్ష' పోర్టబుల్ మిషన్ డెమోను పరిశీలించిన తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

·కేవలం 555/- లకే 55కు పైగా సమగ్ర ఆరోగ్య పరీక్షలు

·సాధారణ ల్యాబ్‌లలో 6,500 పైగా ఖర్చయ్యే పరీక్షలు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో

తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 అక్టోబర్



తిరుపతిలో తుడా కార్యాలయంలో ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సాంకేతికతను జోడించి, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య పరీక్షలను అత్యంత తక్కువ ఖర్చుతో చేరువ చేయాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా రుద్ర నారాయణ చారిటబుల్ ట్రస్ట్ మెడికల్ వింగ్ ఆధ్వర్యంలో 'సంపూర్ణ ఆరోగ్య రక్ష' వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి సమక్షంలో అత్యాధునిక పోర్టబుల్ హెల్త్ స్క్రీనింగ్ మిషన్ డెమో కార్యక్రమాన్ని ట్రస్ట్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ డెమో కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ ప్రతినిధులు తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వయంగా ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మిషన్ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా చూపించారు. సాధారణంగా ప్రైవేట్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌లలో ఈ స్థాయి సమగ్ర పరీక్షలు చేయించుకోవాలంటే దాదాపు రూ. 6,500 పైగా ఖర్చు అవుతుంది. కానీ రుద్ర నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సేవా దృక్పథంతో, సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో అదే నాణ్యమైన 55o హెల్త్ పారామీటర్ల పరీక్షలను కేవలం ?555/-లకే ప్రజలకు అందించేలా ప్రత్యేక రూపకల్పన చేశారు. అత్యున్నత వైద్య ప్రమాణాలతో ల్యాబ్ ఫలితాలకు దీటుగా 98 శాతం ఖచ్చితత్వంతో కూడిన ఫలితాలను,పరీక్ష పూర్తయిన కేవలం 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలోనే నేరుగా లబ్ధిదారుడి వాట్సాప్ మొబైల్ నంబర్‌కు సమగ్ర డిజిటల్ రిపోర్ట్ అందుతుంది. గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, విద్యాసంస్థలు మరియు ఉద్యోగ సంస్థల వద్దకే నేరుగా వెళ్లి ఈ సేవలు అందించేలా పోర్టబుల్ వ్యవస్థను రూపొందించామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పరికరం యొక్క పనితీరు, వేగవంతమైన స్క్రీనింగ్ విధానాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

భక్తుల అంతరంగాల్లో యోగజ్యోతి వెలిగించడమే పిండి దీపారాధన లక్ష్యం

·వైభవంగా పిండి దీపోత్సవ శోభాయాత్ర టీటీడీ జేఈవో వ్రభల గోపీనాథ్

తిరుపతి కదిలించే వార్త అక్టోబర్ 3



తిరుపతిలో టిటిడి పరిపాలన భవనంలో వెనుక. పవిత్ర పెరటాసి మాసం మూడవ శనివారం సందర్భంగా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, వారి అంతరంగాల్లో భక్తి, జ్ఞాన జ్యోతులను వెలిగించడమే పిండి దీపోత్సవ లక్ష్యమని టీటీడీ జేఈవో విద్యా, ఆరోగ్యం ప్రభల గోపీనాథ్ తెలిపారు. టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీబీసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం టీటీడీ వరిపాలనా భవనం పరేడ్ మైదానం నుంచి అలిపిరి పాదాల మండపం వరకు పిండి దీపోత్సవ శోభాయాత్ర మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల నడుమ భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగింది. మనసును పిండిగా.. జ్ఞానాన్ని జ్యోతిగా వెలిగించాలి పిండి దీపారాధనతో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందని జేఈవో తెలిపారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ, భక్తులు తమ మనసును పిండిగా, జ్ఞానాన్ని జ్యోతిగా భావించి భగవంతుని ఆరాధించాలని సూచించారు. కురవ నంబి, తొండమాన్ చక్రవర్తి పిండి దీపంతో శ్రీవారిని ఆరాధించిన విశేషాలను వివరించారు. శాస్త్రోక్తంగా పూజలు శోభాయాత్రకు ముందు టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలో అర్చకులు పిండి దీపానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపాన్ని అలిపిరి పాదాల మండపానికి తీసుకువెళ్లి ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి, డాలర్ దివాకర్ రెడ్డి, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థాచార్యులు, సీఈ మనోహరం, ఎస్ఈ వేంకటేశ్వర్లు, విజీఓ గిరిధర్, సిఎంవో డాక్టర్ కుసుమ కుమారి, ఇతర అధికారులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శ్రీసిటీలోని 'టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్'లో బాయిలర్ పేలుడు ఐదుగురు మృతి

బాధితులకు ఒక్కొకరికి రూ.50 లక్షల నష్ట పరిహారం. . ప్రమాద ఘటన పై విచారణకు ఆదేశం.జిల్లా కలెక్టర్ డా.ఎన్. వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 అక్టోబర్





సత్యవేడు నియోజకవర్గంలో శ్రీసిటీ పరిధిలోని 'టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్' TIL పరిశ్రమలో శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో ఆకస్మిక పేలుడు సంభవించడంతో దురదృష్టవశాత్తు 5 మంది మరణించారని జిల్లా కలెక్టర్ డా.ఎన్. వెంకటేశ్వర్ వెల్లడించారు. శ్రీ సిటీ పరిధిలో గల విదేశీ ఎగుమతులు చేపట్టే ఔషధాల తయారీ పరిశ్రమలోని 2 టన్నుల సామర్థ్యం గల బాయిలర్ ఆకస్మికంగా పేలిపోవడంతో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ?పేలుడు ధాటికి బాయిలర్ పద్ద పనిచేస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, ఎగసివడిన శిథిలాలు తగలడంతో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒక బాయిలర్ ఆపరేటర్, ఇద్దరు ఈటీపీ సిబ్బందితో పాటు మరో ఇద్దరు కార్మికులు ఉన్నారన్నారు. ?మరణించిన వారిలో ఒకరు కోల్‌కతా, ఇద్దరు తమిళనాడు, మరో ఇద్దరు స్థానికంగా చెర్వి, ఇతర ప్రాంతాలకు చెందినవారన్నారు. ?ప్రమాదంలో మరెవరికీ గాయాలు కాలేదన్నారు. ?ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని, సహాయ చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. ?సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలసి ఇతర అధికారులు ఉదయం 10:00 - 10:30 గంటల మధ్యలోనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారన్నారు. ?మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయిందని, దహన సంస్కారాల కోసం శ్రీసిటీ యజమాన్యం తగిన ఏర్పాట్లు చేస్తోందని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల చొప్పున పరిహారం రాబోయే 2 రోజుల్లో అందజేయడం జరుగుతుందన్నారు. మృతుల పిల్లల ఉన్నత చదువులతో సహా అన్ని విద్యా ఖర్చులను శ్రీసిటీ యాజమాన్యమే భరిస్తుందన్నారు. అర్హులైన కుటుంబ సభ్యులకు శ్రీసిటీ లేదా పరిసర పరిశ్రమల్లో తక్షణమే ఉద్యోగావకాశం కల్పిస్తారన్నారు. ?బాధ్యులపై ప్రిలిమినరీ కేస్ నమోదు చేయడంతో పాటు బాయిలర్, ఫ్యాక్టరీస్, ఇండస్ట్రీస్ మరియు పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక విచారణ అనంతరం నిర్లక్ష్యానికి కారణమైన వారిపై తగిన కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ?విధుల్లో నిర్లక్ష్యం వహించిన తిరుపతి బాయిలర్ ఇన్స్పెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గత 18 ఏళ్లలో శ్రీసిటీలో ఇటువంటి ప్రమాదం జరగడం ఇదే తొలిసారను, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి శ్రీసిటీలోని అన్ని పరిశ్రమల్లో వెంటనే థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి, శ్రీ సిటీ ఎండి రవి అన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివ కుమార్ స్వామి

అనంతపురం,కదిలించే వార్త, అక్టోబర్ 3 :

స్థానిక నగరంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కోనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి లీగల్ సెల్ అధ్యక్షుడు శివకుమార స్వామి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

'దావత్-ఎ-వలీమా' వివాహ వేడుకలో మాజీ డిప్యూటీ మేయర్, ఏపీ రాష్ట్ర ఖురైషీ అధ్యక్షుడు అరిపుల్లా..

కడప అక్టోబర్ 3 కదిలించే వార్త



విజయవాడ నగరంలోని హెచ్.ఓ కళ్యాణ మండపంలో మహమ్మద్ ఇస్మాయిల్ ఖురైషీ గారి కుమారుడు మహ్మద్ ఇక్బాల్ ఖురైషీ (విజయవాడ సిటి ఖురైషీ అధ్యక్షుడి)వివాహ మహోత్సవంలో కడప మాజీ డిప్యూటీ మేయర్‌డఏపీ రాష్ట్ర ఖురైషీ అధ్యక్షుడు బి. అరిపుల్లా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ,కడప 28వ డివిజన్ టీడీపీ యువనాయకులు బి.అబ్దుల్లా, గుంటూరు జిల్లా ఖురైషీ అధ్యక్షుడు షౌకత్ అలీ, మంగళగిరి ఖురైషీ అధ్యక్షుడు, బాజి) గౌస్, అజామ్, జీలానీ బాషా, మహబూబ్ అలీ,ఖాదర్ బాషా,సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

ఉలవలపల్లిలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం



కడప అక్టోబర్ 3 కదిలించే వార్త

సేవా సంకల్ప ఉత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ సేవలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడంతో పాటు, లబ్ధిదారులతో మమేకమై వారికి అందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను తెలుసుకునే ఉద్దేశంతో అంగన్‌వాడీ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెండ్లిమర్రి మండలం ఉలవలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాల గురవయ్య యాదవ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, బీజేపీ చిత్తూరు జిల్లా ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ రెడ్డి, బీజేవైఎం సీనియర్ నాయకులు చాగలమర్రి ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సేవలను నాయకులు అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డా. వి.ఎం. థామస్ రేపటి కార్యక్రమ వివరాలు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 3 అక్టోబర్



04.10.2026 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు థర్మల్ చెరువు వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవరాజులు గారి శుభ స్వీకరణకార్యక్రమంలో పాల్గొంటారు మధ్యాహ్నం 3 గంటలకు గొడుగు చింత గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ చీ వర్మ గారు ఆకస్మాత్తుగా ఇటీవలే మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శిస్తారుసాయంత్రం 3.30 గంటలకు పీకే మరివల్లి H/W ఎస్.ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీని నెరవేరుస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 34% రిజర్వేషన్లు కేటాయించిన సందర్భంగా హర్షిస్తూ విలేకరుల సమావేశం డీకే మరి పల్లి హెచ్ డబ్ల్యు త్రాగునీటి నూతన R.O ప్లాంట్ గౌరవ ఎమ్మెల్యే/ ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం గ్రామ సమస్యల తక్షణ పరిష్కారంతోపాటు గ్రామ సంక్షేమం, అభివృద్ధికి గ్రామ ప్రజలతో మమేకమై నిర్వహించే గ్రామసభ సభలో పాల్గొంటారు పై తెలిపిన కార్యక్రమాలకు నియోజక వీణా కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాను

ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం రవితేజ స్కూల్లో అవగాహన.

-రాయచోటి ఫైర్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి





రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 3

రాయచోటి పట్టణంలోని దివ్య తేజ స్కూల్ నందు ఫైర్ పై రాయచోటి ఫైర్ ఆఫీసర్ ఎం వెంకటరామిరెడ్డి, సిబ్బంది డెమో నిర్వహించామని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల విపత్తులు సంభవించినప్పుడు ఎలా వాటిని ఎదుర్కోవాలి ప్రాక్టికల్ డ్రిల్ ద్వారా చేసి చూపించారు.పబ్లిక్ కాంగ్రిగేషన్ ప్లేస్ బస్టాండ్సు,హాస్పిటల్స్ స్కూల్స్ పెట్రోల్ బంక్స్ నందు ప్రమాదాలు జరిగినప్పుడు ఏ రకంగా స్పందించి ఫైర్ సిలిండర్ ద్వారా ఫైర్ ను ఫుట్‌అప్ చేయాలా ఆపరేటింగ్ విధానాన్ని విద్యార్థులకు చూపించామనీ తెలిపారు . ఈ కార్యక్రమంలో దివ్య తేజ స్కూల్ కరస్పాండెంట్ గూడ నాగేశ్వరరావు,స్టాఫ్ విద్యార్థులతొ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 3

చిన్నమండెం మండలం బలిజవల్లె సమీపంలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న వైఎస్ఆర్ సీపీ కార్యకర్త, పెయింటర్ ఇర్షాద్ పఠాన్ ఇటీవల ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.బలిజపల్లె జగనన్న కాలనీలోని ఇర్షాద్ పఠాన్ నివాసానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలని వారు ఆకాంక్షించారు. మాజీ వైస్ ఎంపిపి ఎజాస్ అలీ ఖాన్, మాజీ సర్పంచ్ నజీర్, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కా అంజనప్ప, బురాన్ ఖాన్, జహీర్ ,యేహియా ఖాన్, కూటాల నారాయణప్ప, ఆర్ ఎం పి పెద్దిరెడ్డి, సిబకాతుల్లాఖాన్,ఖదీర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

వేలంకలో ఎరికిరెడ్డి నాగమణి కుటుంబానికి పలువురి పరామర్శ

-జర్నలిస్ట్ నుబ్బు తుమ్మల అత్త నాగమణి మృతికి ప్రముఖుల సంతాపం



కిర్లంపూడి,అక్టోబర్ 3 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ నుబ్బు తుమ్మల అత్త, స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి చిత్రపటానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. నాగమణి కుటుంబ సభ్యులను, ఆమె అల్లుడు జర్నలిస్ట్ నుబ్బు తుమ్మలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి అడబాల వెంకటేశ్వరరావు,యర్రవరం మాజీ ఎంపీటీసీ మైరాల కనకరావు, ప్రైమ్ 9 రిపోర్టర్ ప్రతి శ్రీనివాసరావు, అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్,కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, ఉమర్ ఆలీషా స్కూల్ కరెస్పాండంట్ ఆకుల నవీన్, కోలా వెంకట్, రామవరం టీడీపీ నాయకులు తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పైల బోస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తనయుడు, జనసేన నాయకులు వరుపుల రాజబాబు, లింగంపర్తి జనసేన నాయకులు అల్లు తాతాజీ కూడా నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ, నాయకులు పసుపులేటి సత్యనారాయణ, మళ్ల నాగబాబు, యల్లపు నానాజీ, వెలుగు రిపోర్టర్ పెనగంటి గోవింద్ తదితరులు నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులు దలే చిట్టిబాబు, పోతులూరు మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, కాకినాడ జిల్లా వైసీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కూసుమంచి సూర్యప్రకాష్, రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి పెయ్యల రాజా, 6 టీవీ రిపోర్టర్ దాకారపు కృష్ణ, హరిదాసుల శివ, దలే నాని, శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొల్లుమళ్ల వీరబాబు, సూర్నీడి వీర గంగాధర్ తదితరులు కూడా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్ మిత్రులు ఉడతా అప్పారావు, పెంటకోట సాయి తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగమణి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, జర్నలిస్టులు వేలంకకు చేరుకుని కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎరుబంది సూరిబాబు, వీరంరెడ్డి రమేష్, అరిపి పోలీస్, ఎరికిరెడ్డి బాబురావు, ఎరికిరెడ్డి భూషణం, ఎరికిరెడ్డి బాబ్జి, ఎరికిరెడ్డి అప్పన్న, ఎరికిరెడ్డి రమేష్, ఎరికిరెడ్డి శివ, ఎరికిరెడ్డి ప్రవీణ్, ఎరికిరెడ్డి శ్రీరామ్, ఎరికిరెడ్డి గణేష్, ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

కె ఫణీంద్ర కుమార్ కు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డు





గండేపల్లి అక్టోబర్ 3 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా స్థాయిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర అవార్డులు అందజేయడం జరిగిందన్నారు.ఈ అవార్డుకి ఎంపికైన గండేపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి గా పనిచేస్తున్న కె ఫణీంద్ర కుమార్ కి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపున అక్టోబర్ రెండోవ తేదీన జిల్లా స్థాయిలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ లో గండేపల్లి గ్రామపంచాయతీ నందు పారిశుద్ధ్య నిర్వహణకు గాను స్వచ్ఛ గ్రామ పంచాయితీగా స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర అవార్డు పొందరన్నారు.ఆ సందర్భంగా గండేపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి ఫణీంద్ర కుమార్ ని ఈరోజు 03-10-2026 తేదీన మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ సత్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కే హరికృష్ణ సత్య రెడ్డి , ఏవో కె . చంద్ర రావు , డిప్యూటీ ఎంపీడీవో బి . శిరీష మరియు అన్ని గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజా దర్బారు నిర్వహించిన మంత్రి మనోహర్



తెనాలి, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

తెనాలి జనసేన క్యాం పు కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం ప్రజల వద్ద నుండి పలు సమస్యలుపై అర్జీలు స్వీక రించిన అనంతరం మాట్లాడు తూ ప్రతి సమస్యకు త్వరగా పరిష్కారం చూపుతామని తెలి యజేసిన తెనాలి శాసనసభ్యు లు, రాష్ట్ర ఆహార, పౌరసర ఫరాల, వినియోగదారుల మరి యు వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.

బుర్రిపాలెంలో 3ఇ ళ్ల శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రులు



తెనాలి, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

తెనాలి రూరల్ బుర్రిపాలెం గ్రామంలో 3ఇ టెక్నాలజీతో నిర్మించనున్న ఇళ్లకు ఈరోజు జరగనున్న శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల, వ్యవహారాల శాఖా మంత్రి, తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం సాయంత్రం పరిశీలిం చారు. ఈ సందర్భంగా శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించ నున్న ప్రాంతం, సభా ప్రాంగణం, వేదిక, ప్రజలు మరియు ప్రము ఖుల రాకపోకలకు సంబంధిం చిన ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు.

గెద్దనపల్లిలో ఘనంగా పోషణ మాసోత్సవం, అంగన్వాడీ ఉత్సవం



-నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కిర్లంపూడి,అక్టోబర్ 3 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం గెద్దనవల్లి గ్రామంలో శనివారం పోషణ మాసోత్సవం, అంగన్వాడీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. నీడీపీఓ పూర్ణిమ వర్యవేక్షణలో, గ్రామ టీడీపీ నాయకులు సూరిశెట్టి వెంకట శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు పట్టుచీర, స్వీట్ బాక్స్, పసుపు కుంకుమలు వంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ “సేవా సంకల్ప్ – సే వికసిత్ భారత్” స్ఫూర్తితో ఈ ఉత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రయాణం 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.అంగన్వాడీ కేంద్రం కేవలం భవనం కాదని, గ్రామంలోని తల్లి, బిడ్డ, కుటుంబానికి సేవా కేంద్రమని అన్నారు. ప్రభుత్వ పథకం ఇంటికి చేరడమే సేవ, గర్భిణీకి పోషకాహారంపై అవగాహన కల్పించడమే సేవ, చిన్నారికి ఎదుగుదల, ఆరోగ్యం, విద్య అందించడమే సేవ అని పేర్కొన్నారు.ముఖ్యంగా అంగన్వాడీ న్నూళ్లకు వచ్చే పిల్లలను సొంత పిల్లల్లా చూసుకుని వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు.కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి మరో నాలుగు బోగీలు కలిపితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని







అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎన్ అప్పలరాజు, వీరంరెడ్డి కాశిబాబు, కొ కొండబాబు, తోట రవి, తోట గాంధీ, మారిశె భద్రం,చదరంచంటిబాబు,కాకినాడ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు తులసి సాయి అపర్ణ, కిర్లంపూడి మండలం బిజె అధ్యక్షులు శరణం రాజబాబు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లిలో అర్హులకు పెన్షన్ల పంపిణీ

గండేపల్లి అక్టోబర్ 3 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్పౌస్ (సామాజిక పింఛను),ఇతర పింఛన్లను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ పంపిణీ చేశారు. ఇటీవల మరణించిన అక్కిరెడ్డి నరసింహమూర్తి పెన్షన్‌ను వారి భార్య సత్యవతికి, ఒగ్గు వెంకట్రావు పెన్షన్‌ను ఆయన భార్య లక్ష్మికి అందజేశారు.అదేవిధంగా డయాలసిస్ బాధితుడు రెడ్డి సత్యనారాయణకు డయాలసిస్ పింఛన్‌ను అందించారు.స్థానిక బ్రహ్మం గుడిలో పనిచేస్తుండగా కాళ్లపై టైల్స్ పడి రెండు కాళ్లు విరిగిపోయిన పిల్లి అప్పయ్యమ్మను రామకృష్ణ పరామర్శించి, ఆమెకు పింఛను నగదును అందజేసి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో





టీడీపీ నాయకులు పైల వెంకన్న, ఇప్పర్ల సురేష్, చిటికెల కన్నబాబు, ఒగ్గు గణపతితో పాటు సచివాలయ సిబ్బంది వెస్లీ, గంగాభవాని, కావ్య తదితరులు పాల్గొన్నారు

బీసీలను మోసం చేసే పనిలో చంద్రబాబు నాయుడు

పొన్నూరు, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

2019లోనే సుప్రీంకోర్టు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇవ్వటం కుదరదని బీసీల రిజర్వేషన్ 59 శాతం మించ కూడదని ఆరోజు నే తేల్చి చెప్పింది. అయితే జగ న్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతిగా బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ క్యాస్ట్ గా అభి వర్ణించి రిజర్వేషన్లతో సంబంధం లేకుండా బీసీలకు స్థానికసంస్థల ఎన్నికలలో కానీ,అలాగే శాసన సభ ఎన్నికల్లో కానీ,అలాగే రాజ్యసభ సీట్ల కేటాయింపులో కానీ మంత్రి పదవులు కేటాయిం పులో కానీ దాదాపుగా బీసీలకు 50 శాతం పైన సీట్లనుకేటాయిం చినటువంటి ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది, కానీ ఈరోజు చంద్రబాబు మర లా బీసీలను మోసం చేయాలనే జీవో నెంబర్ 105 ,106 లను తీసుకొని వచ్చి వారి పట్ల కవట ప్రేమను నటిస్తూ ఆల్రెడీ సుప్రీం కోర్టు తీర్పు ఉన్నా కూడా తిరిగి హైకోర్టులో వేయటం హైకోర్టులో వాళ్ళు వేసినటువంటి పిటిషన్ ని కొట్టి వేయడంతో దిక్కుతోచని చంద్రబాబు మరల ఈరోజు తిరి గి నేను సుప్రీంకోర్టుకు వెళుతు న్నానని మరొక డ్రామాకు తెర లేవడం ఇది బీసీల పట్ల ప్రేమ కాదు వారిని మరలా మోసం చేయడానికి మరొక నాటకం అని చెప్పి ఈ సందర్భంగా తెలి యజేస్తూ, బీసీల పట్ల బీసీల నాయకత్వం పట్ల పెద్దపీట వేసింది మాత్రం వైఎస్ జగన్మో హన్ రెడ్డి మాత్రమే, గతంలో దివంగత మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తప్ప మరొక నాయకుడు లేడని ఈ సందర్భంగా తెలియజేస్తూమరొ కసారి బీసీలను మోసంచేయడా నికి ప్రయత్నం చేస్తున్న చంద్ర బాబు నాయుడు ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలను కట్టి పెట్టాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ రాబోయేటటు వంటి స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి విజయాన్ని సాధిం చి బీసీల యొక్క సత్తా చాటు దాం అని ఈ సందర్భంగా తెలి యజేస్తూ, మీ మురళీకృష్ణ చింతలపూడి పొన్నూరు రూరల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.



పారిశుద్ధ్యంపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు – అన్నా క్యాంటీన్ తనిఖీ

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

నగరపాలక సంస్థ కమిషనర్ యం జస్వంత రావు నేడు నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2వ సర్కిల్ పరిధిలో రామ్ నగర్, కొవ్వూరు నగర్, రహమత్ నగర్, కోర్టు రోడ్డు, గుల్జార్ పేట, క్లాక్ టవర్ ఏరియా, ఆర్ట్స్ కాలేజీ ముందర పలు ప్రాంతాల్లో, 4వ సర్కిల్ పరిధిలోని రామచంద్ర నగర్, ఎర్రనేల కొట్టాలు, శ్రీనివాస్ నగర్, రైల్వే ఫీడర్ రోడ్డు, వేణుగోపాల్ నగర్ లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పారిశుద్ధ్యం చాలా అధ్వాన్నంగా ఉందని, ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, మట్టి దిబ్బలు పేరుకుపోయి ఉన్నాయని కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ తమ పరిధిలో శుభ్రతను బాధ్యతగా చేయించాల్సిన శానిటేషన్ సెక్రటరీలు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ పారిశుద్ధ్య పనులపై నిరంతరం మానిటరింగ్ చేస్తూ, నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచాలని, వారంలో రెండు రోజులు తప్పనిసరిగా విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగరంలో ప్లాస్టిక్



వినియోగాన్ని నిషేధించేలా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక గుత్తి రోడ్డు కూడలిలోని అన్నా క్యాంటీన్ ను శనివారం కమిషనర్ సందర్శించారు. అన్నా క్యాంటీన్ లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను కమిషనర్ తనిఖీ చేశారు. క్యాంటీన్ కు విచ్చేసిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆహార నాణ్యతను, నిర్వాహకుల



వ్యవహార శైలిని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ ప్రాంగణం తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ తీరును పరిశీలించారు క్యాంటీన్ పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరిగా పాటిస నిర్దేశించిన ప్రమాణాలను క్యాంటీన్ నిర్వాహకులు చేపట్టాల కమిషనర్ సూచించారు.

యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే ఆర్ డి టి లక్ష్యం

-ధర్మవరంలో విశేష స్పందన భారీగా హాజరైన యువ క్రికెటర్లు

-గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణే లక్ష్యం

- మచ్చా రామలింగారెడ్డి -- ఆర్‌డిటి అభివృద్ధి కమిటీ చైర్మన్

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 3

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా వారిలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి మంచో ఫెరర్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో ప్రతి ఒక్కరూ యువ క్రికెటర్లు భాగస్వాములై ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారు ధర్మవరం పట్టణం నందు గల ఆర్డిటి మైదానం నందు శనివారం ఉదయం రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం ప్రారంభమైంది పెద్ద ఎత్తున ధర్మవరం ప్రాంతం చుట్టుపక్కల ఉన్న యువ క్రికెటర్లు వందలాది మంది తరలివచ్చారు ఈ సందర్భంగా మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వర్ధమాన క్రికెట్ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి,



మద్దతు ఇవ్వడం ద్వారా గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించడమే ఆర్‌డిటి లక్ష్యమని, ఇందుకోసం వనరుల వినియోగం, నిరంతర సాధన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నామని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. ఆర్‌డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ గురించి వివరించారు. ఆటగాళ్ల అభివృద్ధికి నిరంతర సాధన చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు; ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. తదుపరి దశల కోసం



ఎంపికలు, మ్యాచ్‌లు, ఫిట్‌నెస్ శిక్షణ ద్వారా అభ్యర్థులన గుర్తిస్తామని ఆయన తెలిపారు. . ఎంపిక ప్రక్రియలో పాల్గొన తల్లిదండ్రులకు మరియు పీఈటీఎస్‌లకు ఆయన కృతజ్ఞతల తెలిపారు. ఈ ప్రక్రియలో సెలెక్టర్లు యుగంధర్ విజయ రాజు ప్రశాంత్ హరినాథ్ రెడ్డి, సాయి కార్తీక్, ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ ధర్మవరం క్రికెట్ కోచ్ రఫీ బత్తలపల్లి క్రికెట్ కోచ్ రాజశేఖర్ సీనియర్ క్రికెటర్లు మహిళా క్రికెటర్లు పాల్గొన్నారు.

పొగాకు వినియోగం-ప్రాణాంతకం డి. ఎం. అండ్ హెచ్ .ఓ డాక్టర్. కట్టా వెంకటేశ్వర్లు

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

పొగాకు వినియోగాన్ని నిర్మూలించడం ద్వారా పలు రకాల క్యాన్సర్ ,గుండె జబ్బులు లాంటి అసంక్రమిక వ్యాధులను పారద్రోల వచ్చని, మరణాలు నియంత్రించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జాతీయ పొగాకు నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. పొగాకు వినియోగంతో కలిగే అనర్థాలపై ముద్రించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. పొగాకు వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని ఆయన సిబ్బందిని కోరారు. ఆ సంక్రమిక వ్యాధుల కార్యక్రమ అధికారి డా. విష్ణుమూర్తి మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేధమని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు వదార్థాలు విక్రయించరాదని తెలిపారు. విద్యాసంస్థలకు 100 గజాల లోపు పొగాకు దుకాణాలు ఉండరాదని తెలిపారు. పొగాకు వినియోగం వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త శ్రీరాములు గ మాట్లాడుతూ... పొగ తాగడం వలన అనేక భయంకరమైన వ్యాధులు సంభవిస్తాయని, పొగ తాగే వారి కన్నా వక్కన ఉండి పీల్చే వారికే 60% క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అందరితో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి మనోజ్ కుమార్, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు కిషోర్, పణి ఆంజనేయులు, ప్రేమ్, కిషోర్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవ మైనారిటీల కోసం "రిఫార్మ్ ఉత్సవ్

-విజయవాడలో అక్టోబర్ 8న తొలిసారిగా ఎన్.ఎం.డి.ఎఫ్.
సి ద్వారా ఔట్రీచ్ ప్రోగ్రామ్
-మైనారిటీల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు లికేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అనుబంధమైన 'నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ ఉ ఫైనాన్స్ కార్పొరేషన్' (ఎన్ ఎం డి ఎఫ్ సి) ఆధ్వర్యంలో అక్టోబర్ 8న మైనారిటీల కోసం "రిఫార్మ్ ఉత్సవ్"భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఈటె స్వామిదాసు తెలిపారు.తొలిసారిగా విజయవాడలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక "రిఫార్మ్ ఉత్సవ్" నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శనివారం అనంతపురం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఈటె స్వామిదాసు మాట్లాడుతూ మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నతమైన ఉద్దేశ్యంతో సంక్షేమ వథకాలను, తక్కువ వడ్డీతో కూడిన రాయితీ రుణాలను అందిస్తున్నాయని తెలిపారు.అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సరైన సమాచారం లేకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఈ అవకాశాలను అందుకోలే కపోతున్నా రన్నారు.ఈ లోటును భర్తీ చేయడమే లక్ష్యంగా 'రిఫార్మ్ ఉత్సవ్' నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మైనారిటీ మహిళల ఆర్థికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు, విద్యార్థుల ఉన్నత చదువులకు లభించే వివిధ ప్రభుత్వ రుణాలు, శిక్షణా కార్యక్రమాలపై ఎన్ ఎం డి ఎఫ్ సి తరఫున జాతీయ స్థాయి అధికారులు నేరుగా అవగాహన కల్పిస్తారని తెలిపారు. లబ్ధిదారులకు, ప్రభుత్వానికి మధ్య ఇదొక వారధిలా వనిచేస్తుందన్నారు. విజయవాడలో అంబేద్కర్ కళా వేదికలో జరగబోయే ఈ మెగా అవగాహన సదస్సుకు రాష్ట్రంలోని క్రైస్తవ మైనారిటీ సోదర సోదరీమణులు, నిరుద్యోగ యువతీ యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు అందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఈటె స్వామిదాసు పిలుపునిచ్చారు.



ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని క్రైస్తవ మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు

సీజనల్ వ్యాధులను అరికడదాం ..... మలేరియా అధికారి డాక్టర్ మనోజ్

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

అనంతపురం జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వటిష్టమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ పేర్కొన్నారు. శనివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన మలేరియా సబ్ యూనిట్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు ప్రతి ఆరోగ్య సిబ్బంది, పర్యవేక్షకులు ఇంటింటా తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించాలని దోమకాటు వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు ,మెదడువాపు వ్యాధులపై అవగాహన కల్పించాలని, జ్వరాలు గుర్తిస్తే రక్త పరీక్షలు, ఆసుపత్రికి పంపడం చేయాలని, జిల్లా కార్యాలయానికి సమాచారం అందించాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులతో గ్రామాల్లో ఏ ఒక్కరు మరణించకూడదని, మరణాలు జరిగితే సంబంధిత సిబ్బంది బాధ్యులు గా చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 18వ తేదీ నుంచి జిల్లాలో64 టీములు గ్రామాలలో



తయారుచేసి రాత్రి వేళల్లో ఫైలేరియా సర్వే నిర్వహించడంతోపాటు ప్రతి గ్రామంలో సిబ్బంది ఆరు టీములుగా ఏర్పడి ఒక్కొక్క గ్రామంలో 305 మంది ప్రజలకు ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కోసమై రక్తం నమూనాలు సేకరించి అనంతపురం ల్యాబ్ కు పంపాలన్నారు. జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం కరపత్రాలను ప్రతి గ్రామంలో సిబ్బంది పంపిణీ చేయాలని అందుకు సంబంధించిన కరపత్రాలు సిబ్బందికి అందజేశారు. వర్షపు నీళ్ళు నిల్వ ఉన్నచోట దోమ గుడ్లు, లార్వాలను పూర్తిగా నిర్మూలించుటకై



గంబుషియ చేప పిల్లలను ఇప్పటికే జిల్లాలో64550 వదలడం జరిగిందని ఇంకా భవిష్యత్తులో మిగిలిన గ్రామాలలో2,43,900 చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా మలేరియా అధికారి టి వెంకటేశ్వర్లు మలేరియా సబ్ యూనిట్ అధికారులు బత్తుల కోదండరామిరెడ్డి గిరిధర్ రెడ్డి చిగురుపాటి శ్రీనివాసులు ఎస్ ప్రభాకర్ తిరుపాలయ్య నాగేంద్రప్రసాద్ మున్ ఆఫ్ హెల్త్ సూపర్వైజర్లు రమేష్ లోకేశ్వర్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి నూరు బాషా శ్రీధర్ మధు తదితరులు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్నది వైసీపీనే

-వైసీపీ కుట్రలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
-ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు రాజకీయ ప్రధాన్యత కల్పిస్తామన్న సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని అడ్డుకునేందుకు వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల బీసీ వ్యతిరేక విధానాలను, వారి ద్వంద్వ వైఖరిని ఘాటుగా విమర్శించారు. తాజా పరిణామాలపై ?ఆమె ఒక ప్రకటన ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు. బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలనే ఏకైక ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తూ జీవో నెం.105, 1065 జారీ చేశారన్నారు. అయితే, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకూడదని, బీసీలకు ఈ రిజర్వేషన్ దక్కకూడదని వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుపడటం అత్యంత హేయమైన చర్య అని విమర్శలు చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో 34% రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తే, కనీసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లకుండా బీసీలకు ద్రోహం చేశారన్నారు. దానివల్ల స్థానిక సంస్థల్లో ఏకంగా 16,800 మంది బీసీ సోదరులు తమ పదవులను కోల్పోయారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం ఆ పదవులను పునరుద్ధరిస్తుంటే ఓర్వలేక కోర్టుల ద్వారా అడ్డుకుంటున్నారన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి మా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి బీసీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూసే దౌర్భాగ్య సంస్కృతి వైసీపీదన్నారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే కుట్రపూరిత అజెండాతోనే ఆ పార్టీ నేతలు పనిచేస్తున్నారన్నారన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా బీసీలకు దక్కాల్సిన సామాజిక న్యాయాన్ని, రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించి తీరుతామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్ అనే కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత ప్రచారం కోసం నేటి నుండి పది రోజుల పాటు కళాజాత బృందాలతో ప్రచార రథం ద్వారా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టరేట్ నుండి శనివారం రాత్రి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారు ప్రారంభించారు. "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" అనే కార్యక్రమానికి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ అక్టోబర్ 2న మదనపల్లి జిల్లా నుండి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి రైతులలో, యువతలో, విద్యార్థులలో అవగాహన కల్పించే వివిధ చైతన్య కార్యక్రమాలను సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన ద్వారా ప్రచార రథం ఉద్యాన క్లస్టర్ల ప్రాంతాలలో షెడ్యూల్ మేరకు నేటి నుండి పది రోజులపాటు గ్రామాలలో పర్యటించి రోజుకు రెండు కార్యక్రమాలు జానపద కళారూపాలు మరియు విజయగాథలను సందేశాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రచారం నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, ఉద్యాన శాఖ డిడి ధనుంజయ రెడ్డి, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, ఏపీఆర్ఓ ఫక్రుద్దిన్, పీఆర్ఓ సూర్య నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బండమీదపల్లి గ్రామంలో పల్లె పండుగ 3.0 కింద పశువుల షెడ్ల నిర్మాణానికి భూమి పూజ..

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తదితరులు..

బండమీదపల్లి, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

సింగనమల మండలంలోని బండమీదపల్లి గ్రామంలో శనివారం పల్లె పండుగ 3.0 కార్యక్రమం కింద పశువుల షెడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశువులు ఉన్న రైతులు ఇలాంటి షెడ్లు నిర్మించుకుంటే ఆదాయంతో పాటు పశువులకు రక్షణ ఉంటుందని తెలిపారు. అన్ని పనులను 1 – 2 నెలలలోపు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సింగనమల మండలానికి వివిజిరాంజీ (VB-G RAM G) కింద సుమారు రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పశువులు ఉన్న రైతులు షెడ్లు నిర్మించుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తాగునీరు, పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ కావాలని, పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఎపిడి, ఎంపిడిఓ, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఫిరోజ్ ఖాన్‌ను కలిసిన దివ్యాంగ నాయకులు



పొన్నూరు, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ని దివ్యాంగ నాయకులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాన్ని పఠాన్ ఫిరోజ్ ఖాన్ కి బహుకరించి, పుష్పగుచ్ఛం శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్ర మంలో షేక్ దస్తగిరి, "ఉపాధ్యక్షులు రాష్ట్ర దివ్యాంగుల హక్కుల సాధన సమితి,పులి రామయ్య, కొండపల్లి దుర్గారావు పాల్గొన్నా రు.

జర్నలిస్టుల హెల్త్‌కార్డుపై చికిత్స నిరాకరణపై మంత్రికి ఫిర్యాదు



తెనాలి,అక్టోబర్ 03 (కదిలించే వార్త)

జర్నలిస్టుల హెల్త్ కార్డుపై చికిత్స నిరాకరిస్తున్న ఆసుపత్రు పై మంత్రికి ఫిర్యా దు చేయగా తక్షణమే స్పందిం చారు. హెల్త్ కార్డు అమల్లోఉన్నా కొన్ని కార్పొ రేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టుల కు వైద్యం అందడం లేదన్న ఫిర్యాదుపై రాష్ట్ర సమా చార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తక్షణమే స్పందించా రు. ఈ సమస్యను జర్నలిస్టులు కారు మంచి సునీల్ సందీప్,ఒత్కోలు మార్కండేయులు, కంకిపాటి రమేష్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర సమ యాల్లోనూ హెల్త్‌కార్డు ఉన్నప్ప టికీ వివిధ కారణాలతో చికిత్స కు నిరాకరి స్తున్నారని తెలిపా రు.ఈ విష యాన్ని ఇప్పటికే డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈవో దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. దీంతో మంత్రి పార్థసారథి సమాచార కమిషన ర్‌తో ఫోన్‌లో మాట్లాడి, సమస్య ను పరిశీలించి జర్నలి స్టులకు ఇబ్బందులు లేకుండా త్వరితగ తిన చర్యలు తీసుకో వాలని సూచించినట్లు సునీల్ సందీప్ తెలిపారు. హెల్త్‌కార్డు ద్వారా సేవలందించే ఆసుపత్రుల వివ రాలను స్పష్టంగా అందు బాటు లో ఉంచడంతో పాటు చికిత్స నిరాకరణపై ఫిర్యాదుల స్వీకర ణ, పర్యవేక్షణ వ్యవస్థను పటి ష్టం చేయాలని కోరారు. సమ స్యపై వెంటనే స్పందించిన మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

షాది ఖానాలో మరమ్మతులు



పొన్నూరు, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాలతో పొన్నూరు పట్టణం లోని ఏపీజే అబ్దుల్ కలాం షాదీ ఖానాలో అవసరమైన మరమ్మ త్తులను చేపట్టడం జరిగింది. షాదీఖానా వరిసరాల్లో రంగులు వేయడంతో పాటు, వాటర్ ట్యా వులు మరియు నీటి సరఫరాకు సంబంధించిన పరికరాలకు మరమ్మతులు చేపట్టారు. షాదీ ఖానాను వినియోగించే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు, కార్యక్రమాలకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపా యాలను మెరుగుపరిచే చర్య ల్లో భాగంగా ఈ పనులు చేపట్టి నట్లు షాది ఖానా కమిటీ నిర్వా హకులు తెలిపారు.షాదీఖానా పరిశు భ్రత, నిర్వహణ, మౌలిక సదుపాయాల మెరుగుదలకు భవిష్యత్తులోనూ అవసరమైన చర్యలు కొనసాగిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మాహి కౌసర్ కి ఆర్థిక సహాయం నాజ్ హెల్పింగ్ హాండ్స్



పొన్నూరు, అక్టోబర్ 03 (కదిలించే వార్త)

నాజ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.పొన్నూరు నియోజకవర్గ వైఎస్ ఆర్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ సూచనల మేరకు, నాజ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించా రు.పొన్నూరు పట్టణంలోని29వ వార్డుకు చెందిన మాహి కౌసర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యం లో, ఆమె కుటుంబానికి హాస్పి టల్ ఖర్చుల నిమిత్తం రూ.5,000 లు ఆర్థిక సహాయా న్ని వైఎస్ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షులు షేక్ నాజర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సంద ర్భంగా షేక్ నాజర్ మాట్లాడు తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ నాజ్ యూత్ సభ్యులు అండగా నిలుస్తారు అని తెలిపా రు.ఈ కార్యక్రమంలో నాజ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమీక్షా సమావేశం

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనల మేరకు, అనంతపురము నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు శనివారం, 03-10-2026 న కమిషనర్ చాంబర్ నందు కమిషనర్ యం. జస్వంత రావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై అధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా అధికారులు మరియు సిబ్బంది వెంటనే స్పందించి, అధికారిక గ్రూపులో పెట్టిన ప్రతి మెసేజ్ చదువుతూ అలర్ట్ గా ఉండాలని, ఎన్నికల విధుల వల్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేస్తూ కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ నిర్వహణ..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం సాయంత్రం శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు కు సంబంధించిన 55వ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది 1-10-2025 నుండి 30-9-2026 వరకు జరిగిన రూ.110 కోట్ల ఖర్చుల పరిపాలనా అనుమతులకు బోర్డు ఆమోదించింది. నిధుల వినియోగానికి సంబంధించి వచ్చిన అమౌంట్ ను కేవలం జీతాలకు మాత్రమే ఖర్చు చేయాలని, వేరే ఇతర వనులకు ఖర్చు పెట్టాలంటే పని ప్రారంభించడానికి ముందే ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా ప్రత్యేక చెల్లింపులు చేయాల్సి వస్తే ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి చేయాలని చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈకి లేఖ రాయాలని నిర్ణయించారు. కల్లూరు - గార్లదిన్నె మధ్య ఉన్న స్కీమ్ కు సంబంధించిన పాత సర్వీస్ కనెక్షన్ ను పునరుద్ధరణ చేయాలని సూచించారు. - ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, డిఈ రామారావు, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధి రామేశ్వర్ వృష్టి, జేఈ జ్ఞానభార్గవ్, జిల్లా పరిషత్ డివ్యూటీ సీఈవో, ఇరిగేషన్ ఈఈ, డివ్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

CII PARTNERSHIP SUMMIT

2026 రీజనల్ కాన్ఫరెన్స్ కు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి..

-: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

- జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో ఈనెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ సన్నద్ధతపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, జేఎన్టీయూ అతిథి గృహంలో, ఇతర అన్ని చోట్ల పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. కార్యక్రమానికి వచ్చే డెలిగేట్ల కోసం ఏర్పాట్లు చేపట్టాలని, భోజన ఏర్పాట్లు, ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్, డయాస్, తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పార్టనర్ షిప్ సమ్మిట్ కోసం సన్నద్ధం కావాలని, అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి పురోగతి సమీక్షించడం జరుగుతుందన్నారు. - ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసీ జెడ్ఎం నాగకుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

-పీజీఆర్ఎస్ పిటిషన్ ల పరిశీలన.. సరిగా ఎండార్స్మెంట్లు ఇవ్వని కారణంగా మండల సర్వేయర్, తహసీల్దార్, ఎంపీడీవోలకు మెమో జారీ..



తాడిపత్రి, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

తాడిపత్రి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) అర్జీల డిస్పోజల్ నాణ్యతను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సరిగా ఎండార్స్మెంట్లు ఇవ్వని కారణంగా మండల సర్వేయర్, తహసీల్దార్, ఎంపీడీవోలకు మెమో జారీ చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి స్పీకింగ్ ఆర్డర్స్ సరిగా ఇవ్వని కారణంగా తహసిల్దార్ కు, అర్జీలకు సంబంధించి సర్వే చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వని కారణంగా మండల సర్వేయర్ కు, అర్జీలను పరిశీలించకుండా ముందుకు పంపించినందుకు ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ మెమోలు జారీ చేశారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం నాణ్యతగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాబోవు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు సకాలంలో పూర్తి చేయాలి

- అనంతపురము జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

రాబోవు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు సకాలంలో పూర్తి చేయాలనీ అనంతపురము జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్, పంచాయతీ, జిల్లా పరిషత్ అధికారులతో రానున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు అన్ని విధాల ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు ఇస్తున్న నిబంధనల మేరకు సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంబంధిత వనులు ప్రణాళికా బద్ధంగా చేవట్టాలని, ఏ అంశం ఏ సమయంలోపు పూర్తి చేయాలి, నిబంధనల మేరకు ఆ ప్రక్రియ పూర్తి చేశారా అని రోజువారీగా సమీక్షించుకుని చర్యలు చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, అనంతపురము మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, జిల్లా పరిషత్ డివ్యూటీ సీఈఓ మల్లికార్జున, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఆర్డీటీ సేవలు మరువలేనివి









-కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్డీటీ ఒక కల్పవృక్షం
-విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
-ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా తాను కూడా కొంత భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నా.
-సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ మంజూరు.
-బీడు పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్డిటి సహకారంతో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, చిన్నారులు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్డీటీ ఒక కల్పవృక్షంలా అండగా నిలుస్తోందని కొనియాడారు. బీడువల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఆర్డీటీ సహకారంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు ఆర్డీటీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా పాఠశాలలకు హాజరు పెరగడంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ మంజూరు ప్రక్రియలో అసెంబ్లీ లో ఈ సమస్య ను సీఎం చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి బాధ్యత గా తాను భాగస్వామిగా పాలు పంచుకోవడం ,ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన మిగతా ప్రజా ప్రతినిధుల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాధించిన విజయాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ఆర్డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగేందుకు కృషి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అందుకు ఆ సంస్థ యాజమాన్యానికి,సిబ్బందికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆ ంధ్రప్రదేశ్ విద్యా విధానంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా అనేక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ.10,120 కోట్లతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పేదల అభ్యున్నతి, మహిళా--శిశు సంక్షేమం, నీటి సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, పేదల ఆరోగ్య భద్రత, జీవనోపాధుల కల్పన వంటి అనేక రంగాల్లో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్, మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్తో పాటు ఆర్డీటీ



ఉద్యోగులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రగతిలో ఆర్డీటీ సంస్థ పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం, నీటి సంరక్షణ, వ్యవసాయం ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో ఆర్డీటీ అందిస్తున్న సేవలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. గతంలో ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ ఎంతో కష్టపడి తాము విద్యలో రాణించామని అందుకే తాము అత్యుత్తమ పదవులను పొందామని గుర్తు చేశారు. చదువు కుంటే ఎక్కడైనా రాణించ వచ్చునని ఏదైనా సాధించగలుగుతామన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆర్డిటి అందించిన సైకిళ్లు పేద విద్యార్థులకు ఎంతో వరం అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. బీడుపల్లి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా బీడుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల లోని సుమారు 68 మంది విద్యార్థులకు ఆర్ డి టి సంస్థ ద్వారా రూ 4 లక్షల రూపాయల వ్యయంతో అందించిన సైకిళ్లను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డీఈవో కిష్టప్ప, ఆర్డిటి సంస్థ ప్రతినిధులు మోహన్ మురళి , హనుమంతప్ప సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు,స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమలేశు వైస్ చైర్మన్ లావణ్య భాయి ఎంఈఓ అబ్దుల్ మాలిక్ స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్డీటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు జ్ఞాపిక అందజేత

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 03:

పుట్టపర్తి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ అధినేత జగదీశ్ కదమ్ శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గిన్నిస్ వరల్డ్ రికార్డు జ్ఞాపికను అందజేశారు. పుట్టపర్తి సమీపంలో నిర్మాణంలో ఉన్న బెంగళూరు--విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనుల్లో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన సందర్భంగా ఈ జ్ఞాపికను జిల్లా కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ రంగంలో సంస్థ సాధించిన ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డుల వల్ల జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అభినందనలు తెలిపారు. భారతదేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని, ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పేలా ఇలాంటి ప్రతిష్టాత్మక రికార్డులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ భవిష్యత్తులో మరిన్ని విజయాలు



సాధించి, దేశ నిర్మాణ రంగ అభివృద్ధిలో తన సేవలను మరింత విస్తృతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ వాయిదా....

-ముఖ్యమంత్రి చంద్రబాబు భాగస్వామ్యంతో నిర్వహించేందుకు నిర్ణయం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 03:--

ధర్మవరం చేనేత రంగ అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ కార్యక్రమం వాయిదా పడింది. ముందుగా అక్టోబర్ 5వ తేదీన ధర్మవరం మార్కెట్ యార్డులో నిర్వహించేందుకు నిర్ణయించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న నేపథ్యంలో కార్యక్రమ తేదీని వాయిదా వేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ధర్మవరం చేనేత కార్మికుల చిరకాల కల అయిన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. అదే విధంగా ధర్మవరంలో చేపట్టనున్న ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజ్ భూమి పూజ కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు పేర్కొంది. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ధర్మవరం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో నిరంతరం కృషి చేస్తూ వచ్చిన నేపథ్యంలో, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ కార్యక్రమం మరింత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. కార్యక్రమానికి సంబంధించిన కొత్త తేదీ, సమయం మరియు ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మంత్రి కార్యాలయం పేర్కొంది. కార్యక్రమం వాయిదా పడిన విషయాన్ని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, నాయకులు, చేనేత కార్మికులు, ప్రజలు గమనించాలని కోరింది.



కరువు మండలాల ప్రకటనతో కరువు పరిష్కారం కాదు

-రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించి కరువు మాన్యువల్ ప్రకారం చర్యలు చేపట్టాలి
-రాయదుర్గం, పెద్దవప్పూరు, పెద్దవడుగూరు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం డిమాండ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

అనంతపురంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కరువు మండలాలను ప్రకటించడం వల్ల మాత్రమే రైతుల సమస్యలు పరిష్కారం కావని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పేర్కొంది. కరువు మాన్యువల్ ప్రకారం రైతులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని డిమాండ్ చేసింది. కరువు తీవ్రత ఉన్న రాయదుర్గం, పెద్దవప్పూరు, పెద్దవడుగూరు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.20 వేల కోట్ల ప్రత్యేక కరువు నిధులు కేటాయించాలని, ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు ఎల్ నినో ప్రభావం వల్ల సాగుచేసిన వేరుశనగ పూర్తిగా ఎండిపోయినది కందిదిగుబడి వచ్చే పరిస్థితి లేకోకుండా ఉన్నది పత్తి ఎదుగుదల లేక రైతులు తొలగిస్తున్నారు భూగర్భ జలాలు అడుగంటిపోయి పండ్ల తోటలు ఎండిపోయి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు కావున కరువుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం, దెబ్బతిన్న పండ్లతోటలకు ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. రైతుల అన్ని రకాల అప్పులు మాఫీ చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వంట నష్టపరిహారం అందించాలని కోరింది. 2026లో అనంతపురం జిల్లాలో 53 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొంటూ, ఆయా కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ కుటుంబాల పిల్లల విద్య, వైద్యం బాధ్యతలను ప్రభుత్వం తీసుకోవాలని కోరింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పశుగ్రాసం, తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువులకు ఉచితంగా దాణా, మందులు అందించాలని కోరింది. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, వలసలను అరికట్టేందుకు ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేసింది. కంద్ర ప్రభుత్వం తక్షణమే కేంద్ర బృందాన్ని



అనంతపురం జిల్లాకు పంపించి కరువు పరిస్థితులను పరిశీలించాలని, అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరింది. కరువు మండలాలను ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకోకుండా కరువు మాన్యువల్‌లో ఉన్న అన్ని సహాయక చర్యలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి









-పెనుకొండ సబ్ డివిజన్ పరేడ్ గ్రౌండ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత

-ఘనంగా 'ఆపరేషన్ త్రిశూల్' అవగాహన సదస్సు

-హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

పెనుకొండ, కదిలించే వార్త,అక్టోబర్,03:

సమాజాన్ని వేధిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి, 'జీరో డ్రగ్స్' సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని సర్కిల్ ఇన్ స్పెక్టర్ (CI) కార్యాలయం సమీపంలో SRR ఛారిటబుల్ ట్రస్ట్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన 'పోలీస్ పరేడ్ గ్రౌండ్'ను మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆపరేషన్ త్రిశూల్ -- అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్" బృహత్తర అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు.

- మంత్రి సవిత మాట్లాడుతూ...

డ్రగ్స్ రహిత సమాజం -- ప్రజా భాగస్వామ్యం: యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

-విద్యార్థులకు దిశానిర్దేశం:

విద్యార్థులు చెడు వ్యసనాలకు, సెల్‌ఫోన్ అతి వినియోగానికి దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. పరిమితంగా ఫోన్ ఉపయోగిస్తూ చదువు, క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానికంగా పారిశ్రామికాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, వాటిని అందుకునేలా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

-మహిళల భద్రత అందరి బాధ్యత:

సమాజంలో మహిళలకు పూర్తి భద్రత, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

రోడ్డు భద్రతా నిబంధనల పాటింపు: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

-జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

పెనుగొండ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ లైటింగ్, రైతు బజార్, ఆసుపత్రి అభివృద్ధి వంటి నిరంతర వినూత్న కార్యక్రమాలు చేపట్టడాన్ని కొనియాడారు.పిల్లల ఆటపాటలు, శారీరక వికాసానికి ఈ ప్లేగ్రౌండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇటువంటి ముఖ్యమైన ప్రాజెక్టును మంజూరు చేసిన మంత్రి గారికి మరియు సమర్థవంతంగా పూర్తి చేసిన పోలీస్ డిపార్ట్‌మెంట్ (SP) కి అభినందనలు తెలిపారు.జిల్లాలో ఎన్నో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా, వాటిని పిల్లల క్రీడలు మరియు కమ్యూనిటీ అవసరాల కోసం వినియోగించేలా పోలీస్ శాఖ సహాయంతో మరిన్ని ప్లేగ్రౌండ్‌లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాలనీ వాసులు మరియు స్థానిక ప్రజలు ఈ స్థలాన్ని క్రమశిక్షణతో ఉపయోగించుకుంటూ పరిశుభ్రంగా కాపాడుకోవాలని కోరారు.


-జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...


ఒకప్పుడు ముళ్లకంపలు, పాములు, పిచ్చి గడ్డితో ఉపయోగం లేకుండా ఉన్న ఈ స్థలాన్ని శుభ్రం చేసి పెనుకొండ సబ్ డివిజన్ పరిధిలో పరేడ్ గ్రౌండ్‌గా తీర్చిదిద్దామని ఎస్పీ తెలిపారు.ఈ మైదానం కేవలం పరేడ్ గ్రౌండ్‌గా మాత్రమే కాకుండా స్థానిక ప్రభుత్వ పాఠశాల, సరస్వతీ స్కూల్ విద్యార్థులకు, కోట వీధి నివాసితులకు మరియు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే ప్రజలకు బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ గ్రౌండ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మైదానాన్ని తమ సొంత మైదానంగా భావించి, ప్రాంగణంలో చెత్త చెదారం వేయకుండా పరిశుభ్రంగా పర్యవేక్షించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నేరాల నియంత్రణకు 'ఆపరేషన్ త్రిశూల్' పేరుతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా డ్రగ్స్ రహిత సమాజం మహిళలపై జరిగే నేరాల అడ్డుకట్ట రోడ్డు ప్రమాదాల నివారణలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు.

-మహిళల మరియు ప్రజల రక్షణ కోసం: 112

డ్రగ్స్ సంబంధిత సమాచారం మరియు ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్: 1972 ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి





-ఉరవకొండ నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

ఉరవకొండ, కదిలించే వార్త, అక్టోబర్ 03:

ఉరవకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నేడు కౌకుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ శ్రీ పూల నాగరాజు, ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు, మాజీ మంత్రి శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పూల నాగరాజు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థులు వందకు వందశాతం విజయాన్ని సాధించేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వ విధానాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రతి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పూల నాగరాజు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసుకుని ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామంలో కూటమి అభ్యర్థులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన కార్యాచరణ, గ్రామస్థాయిలో సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు, కార్యకర్తలకు పూల నాగరాజు



పిలుపునిచ్చారు.

మదనపల్లెలో సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి తదితర ప్రముఖుల పర్యటన పోలీసుల పకడ్బందీ భద్రత నడుమ ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత విజయవంతంగా ముగిసింది





మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ పర్యవేక్షణలో, ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, సామాన్య ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా చూశారు.

వీఐపీల భద్రతతో పాటే అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అహర్నిశలు శ్రమించి, విధులు నిర్వర్తించి ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అంగన్వాడీల ఉత్సవం





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

అంగన్వాడీ కేంద్రంల సందర్శనలో భాగంగా స్థానిక 11వ డివిజన్ లో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి వీణా మాధురి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి డివిజన్ ఇంచార్జి శ్రీనాథ్, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణలు మేము అందరం కలిసి వెళ్లి పిల్లలకు సేవలు మరియు తల్లులకు అందిస్తున్న పోషక పదార్థాలు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. మీ పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు.

రేపే సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాలయ ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న మహాలయ ముక్తి హోమం ముక్తి దీపం రేపు అనగా అక్టోబర్ 4వ తేదీ ఆదివారం నవమి తదువరి దశమి తిధి నందు సంగమేష్ నగర్ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలోజరుగును ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నుంచి విచ్చేసిన మీనాక్షి మాతాజీ గారు గరుడ పురాణం పితృదేవతలు పితృ కార్యక్రమాలు ముక్తి హోమం యొక్క అవశ్యకత మీద ప్రవచనం చేసేదరు అనంతరం గోపూజ, శివునికి రుద్రాభిషేకం ,రుద్ర హోమం, గణపతి హోమం ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగును ఈ కార్యక్రమంలో బెంగళూరు నుంచి వచ్చిన అరుణ్ , రాజేష్ భరద్వాజ్ స్వామీజీ మోక్ష నారాయణుడు ముక్తీశ్వరుని ప్రత్యేక అలంకారం చేసేదరు అనంతరం నారాయణ సేవ జరుగును

నాణ్యతగా పనులు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

-పెద్దపప్పూరు మండలంలోని చాగల్లు రిజర్వాయర్ వద్ద ఓడిఎం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..


అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 03 :


చాగల్లు రిజర్వాయర్ వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఓ డ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) పనులను నాణ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం పెద్దపప్పూరు మండలంలోని చాగల్లు రిజర్వాయర్ వద్ద ఓ డ ఎం (O&M – ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ డ ఎం పనులను పరిశీలించి, నీట్‌గా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు ఇచ్చారు.

-పెద్దపప్పూరులోని సచివాలయం-1 తనిఖీ :

అనంతరం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని సచివాలయం-1ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఐవిఆర్ఎస్ (IVRS) కాల్స్ ద్వారా ప్రజల నుంచి వచ్చే సంతృప్తి స్థాయిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రస్తుతం సచివాలయం పరిధిలో సంతృప్తి స్థాయి 77 శాతంగా ఉండగా, సంతృప్తి స్థాయి 90 శాతం దాటేలా సిబ్బంది అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సచివాలయం ద్వారా నాణ్యమైన సేవలను అందించాలని, అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తహసీల్దార్ బాలాజీరాజు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చేదుళ్ల గ్రామంలో వి బి జి రాంజీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 03 :

బుక్కరాయసముద్రం మండలంలోని చేదుళ్ల గ్రామంలో శనివారం వి బి జి రాంజీ పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. గ్రామంలోని చెక్ డ్యాం డిసిల్టింగ్ (పూడిక తీత) పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దాదాపు 70 మంది వేజ్ వర్కర్స్ (ఉపాధి కూలీలు) పనులు చేస్తుండగా, వారితో జిల్లా కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. కూలీలకు సగటు రోజువారీ వేతనం రూ. 312 వరకు వస్తుందని, పని చేసిన వారికి వేతనం సరిగా పడుతోందని అధికారులు తెలిపారు. ఈ మధ్య కాలంలో గ్రామంలో సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) జరిగిందా అని కూలీలను అడగగా, సుమారు 6 నెలల కిందట సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు కూలీలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 125 రోజులు పూర్తయిన వారికి, రైతుల సొంత పొలాల్లో (బీడు భూములు) హాఫ్ మౌంటర్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి జిల్లా కలెక్టర్ ను కూలీలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710